


కొండపి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఈనెల 28, 29న సైన్స్ ఫెయిర్ జరగనుంది. ఈ నేపథ్యంలో పాఠశాలలో జరుగుతున్న మరమ్మతులను ఆదివారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ శ్రీబాల వీరాంజనేయస్వామి ఆదివారం పరిశీలించారు.

18వ వసంతంలోకి..
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
సోమవారం 28 అక్టోబరు 2024
పేజీలు 8

# నా ఎదుగుదలకు ఒంగోలు దిక్సూచి



## ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చటంలో సఫలీకృతుడనయ్యా
## నాకు సంబంధించిన శాఖ పనిని కూడా ఒంగోలు నుంచే ప్రారంభిస్తా
## ఏపి 20 సూత్రాల పథకం అమలు ఛైర్మన్ లంక దినకర్
## ఆత్మీయ సమావేశంలో ఘనంగా లంక దినకర్‌కు ఘన సన్మానం




ఒంగోలు, మేజర్‌న్యూస్ : నా ఎదుగుదల వెనుక ఒంగోలు దిక్సూచి లా పనిచేస్తుందని ఏపీ 20 సూత్రాల పథకం అమలు ఛైర్మన్ లంక దినకర్ పేర్కొన్నారు. ఒంగోలులోని ఏ వన్ కన్వెన్షన్ హాలులో ఆదివారం లంకా దినకర్ ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ 20 సూత్రాల పథకం అమలు లంక దినకర్ మాట్లాడుతూ వెనుకబడిన ప్రకాశం జిల్లా ఎలా పాలకుల నిర్లక్ష్యానికి గురైందో, జిల్లా సమగ్ర అభివృద్ధి జరగాలంటే ఎటువంటి చర్యలు చేపట్టాలో, వెనుకబడిన జిల్లాల జాబితాలో ప్రకాశం చేర్చాల్సిన ఆవశ్యకతల గురించి వారు తయారు చేసిన విజన్ ప్రకాశం డాక్యుమెంటరీ ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాకముందే రాష్ట్ర బిజెపి నాయకుల సహకారంతో కేంద్రంలోని ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ఎదుట 2024 ఆగస్టు 27న ఉంచడం జరిగింది అన్నారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే జరిగిన బడ్జెట్ సమావేశంలో కేంద్రం ప్రకాశంను వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చడమే కాకుండా, జిల్లా సమగ్ర అభివృద్ధికి తగిన నిధులు కేటాయించడంతో తన తొలి విజయం ప్రారంభమైందని ఆనందం వ్యక్తం చేశారు. దీని కారణంగా జిల్లాలోని కనిగిరి ప్రాంతంలో నిమ్జ్, దొనకొండ ఇండస్ట్రియల్ కారిడార్‌తో పాటుగా జిల్లాలోని పలు ప్రాంతాలలో రైల్వే లైన్ల అనుసంధానం పనులకు శ్రీకారం చుట్టినట్టు అయిందన్నారు. అభివృద్ధి పట్ల తనలోని లోతైన ఆలోచనలు, ఆచరణ పద్ధతులు గమనించిన చంద్రబాబు నాయుడు తనకు ఏపీ 20 సూత్రాల పథకం అమలు చైర్మన్ పదవి ఇచ్చారని తెలిపారు. తనకు జన్మనిచ్చిన ఒంగోలు మరవకుండా తనకు సంబంధించి ప్రతి అభివృద్ధి కార్యక్రమం ఒంగోలు నుండి ప్రారంభం అయ్యేలా తగు జాగ్రత్తలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. 20 సూత్రాల పథకం అమలు అంటే రాష్ట్రంలోని ప్రభుత్వ అన్ని మంత్రిత్వ శాఖలతో కూడిన బాధ్యత అన్నారు. గ్రామీణ ప్రాంత అభివృద్ధి, యువత, మహిళల, విద్యార్థుల అభివృద్ధి ఈ శాఖలో ఉంటుందన్నారు. ఉపాధి నుండి, ఉద్యోగ అవకాశాలు రాబట్టేందుకు అన్ని అవకాశాలు ఈ శాఖలో ఉన్నాయన్నారు. జల జీవన్ మిషన్ ను గత వైసిపి ప్రభుత్వం ఇటువంటి నిధులు కేటాయించకుండా కేంద్ర నిధులను వాడి నిర్లక్ష్యం చేసిందన్నారు. అయితే ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఒక అడుగు ముందుకు వేసి జల జీవన మిషను రాష్ట్రంలో అత్యధిక నిధులు కేంద్రం నుండి రాబట్టడమే కాకుండా ప్రతి గ్రామంలోని రక్షిత మంచి నీటి పథకం ఏర్పాటుతో పాటు ప్రతి ఇంటికి తాగునీరు అందించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. నాకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం తన ప్రతి అధికారాన్ని వినియోగిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.



బిజెపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, క్విజ్ విద్యాసంస్థల అధినేత నిడమానూరి సూర్య కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ ఇంతింతై వటుడింతై అన్న తీరుగా లంక దినకర్ మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. దినకర్‌లోని సూక్ష్మ బుద్ధి, లోతైన ఆలోచన తీరు, ఆలోచనలను అమలులో పెట్టే పద్ధతే

మిగతా 3లో

# జనసేన జోలికొస్తే ఊరుకోం

## టిడిపి పొత్తు ధర్మం పాటించాలి
## మీడియాతో జనసేన నేత జడ బాలనాగేంద్రం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి, జనసేన జోలొస్తే ఊరుకునే ప్రసక్తే లేదని జనసేన పార్టీ జిల్లా ప్రచార కమిటీ కో ఆర్డినేటర్ జడ బాలనాగేంద్రం టిడిపి నేత ఎద్దు శశికాంత్ భూషణ్‌ను హెచ్చరించారు. ఆదివారం ఒంగోలులోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో శశికాంత్ భూషణ్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కూటమిలో ఉన్న మనం పొత్తు ధర్మం పాటించాలని సూచించారు. అలా కాకుండా నోటికి ఇష్టమెచ్చినట్లు మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ ఎలా కలిసి ఉంటున్నారో అలానే క్రింద స్థాయి కూటమి శ్రేణులు కూడా ఉండాలని సూచించారు. అలా కాకుండా నోటికొచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని జడ స్పష్టం చేశారు. డొక్కా సీతమ్మ అన్నదానంపై విమర్శలు చేయడం సిగ్గు చేటన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఉన్నారు.

# బాలినేని మాకు శాశ్వత శత్రువే

## జనసేన శ్రేణులను బాధించిన నా వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నా..
## మీడియాతో టిడిపి నేత ఎద్దు శశికాంత్ భూషణ్




ఒంగోలు, మేజర్‌న్యూస్ : బాలినేని శ్రీనివాసరెడ్డి ఏ పార్టీలో ఉన్నా మాకు శాశ్వత శత్రువేనని తెలుగు దేశం పార్టీ నాయకులు ఎద్దు శశికాంత్ భూషణ్ అన్నారు. జనసేన శ్రేణులను బాధించిన నా వ్యాఖ్యలను ఉపసంహరించుకున్నట్లు ఆదివారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం ద్వారా తెలియజేశారు. బాలినేని శ్రీనివాసరెడ్డి వలన ఒంగోలు టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎన్నో కష్టాలు పడ్డారన్నారు. దౌర్జన్యాలు, దాడులు, అక్రమ కేసులు పెట్టించుకున్నామని వివరించారు. ఇప్పుడు బాలినేని కూటమి ప్రభుత్వంలో ఉన్న జనసేనలోకి చేరితే అంతా మరిచిపోయి బాలినేనితో అప్యాయంగా ఉండలేమని తెగేసి చెప్పారు. బాలినేని ఏ పార్టీలో ఉన్నా కూడా మాకు శాశ్వత శత్రువేనని మరో సారి స్పష్టం చేశారు. పవన్ కల్యాణ్‌ను గౌరవిస్తాం, చంద్రబాబు నాయుడుతో సమానంగా మర్యాదిస్తామని తెలిపారు. నా మాటలు జనసేన శ్రేణులను బాధిస్తే వెంటనే ఉపసంహించుకుంటున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఉన్నారు.

# తీర ప్రాంతంలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు



రేపల్లే, మేజర్‌న్యూస్: సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను గ్రామీణ ప్రజలకు పేదలకు అందుబాటులోనికి తీసుకురావడానికి ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బాపట్ల జిల్లా బ్రాంచ్ వైస్ చైర్మన్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ చైర్మన్ తీర ప్రాంతంలో ని ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వసంతం వీర రాఘవయ్య అన్నారు.ఆదివారం రేపల్లె ప్రాంతంలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందజేస్తున్న సంజీవని ఎమర్జెన్సీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో విజయవాడకు చెందిన ప్రసిద్ధ హాస్పిటల్ మణిపాల్ వారి నిర్వహణలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచి వారి సహకారంతో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రేపల్లె బ్రాంచ్ వారి తోడ్పాటుతో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వసంతం మాట్లాడుతూ ఈ శిబిరంలో అత్యంత విలువైన ఖరీదైన వైద్య పరీక్షలు ఉచితంగా వారికి అందించటం జరిగిందని ఈ విధంగా ఇలాంటి వైద్య శిబిరాలు ప్రఖ్యాత వైద్య సంస్థలచే రేపల్లె ప్రాంతంలో రాబోయే కాలంలో కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా నిరంతరం నిరుపేదలకు ప్రత్యేకించి వైద్య సేవలను అతి తక్కువ ఖరీదు అయిన మందులను అతి తక్కువ వెలకు అందజేసేటువంటి ఒక నిర్మాణాత్మకమైన టువంటి మెడికల్ క్యాంపును ప్రఖ్యాత వైద్యులు డాక్టర్ గోపాలం శివన్నారాయణ సహాయ సహకారాలతో త్వరలో ప్రారంభించబడటం జరుగుతుందని తెలియజేశారు. ఈ విధమైనటువంటి అవకాశాలను రేపల్లె మరియు చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని డాక్టర్ వసంతం కోరారు. ఈ రేపల్లె సంజీవని ఎమర్జెన్సీ అండ్ సూపర్ స్పెషాలిటీస్ హాస్పిటల్ ప్రాంగణంలో గుండె జబ్బులకు సంబంధించి నరముల వ్యాధులకు సంబంధించి ఎముకల వ్యాధులకు సంబంధించి ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయటం జరిగింది. ఈ శిబిరంలో దాదాపు 150 మంది రోగులను పరీక్షించి ఈసీజీ 2 డి ఎకో బోన్ డెన్సిటీ లాంటి విలువైన పరీక్షలను ఉచితంగా నిర్వహించి వారికి డాక్టర్ శివ కోటేష్ కార్డియో స్పెషలిస్ట్ డాక్టర్ వికాస్ ఆర్థో స్పెషలిస్ట్ డాక్టర్ ఇమ్మానుయేల్ న్యూరో స్పెషలిస్ట్ ప్రశాంత్ 2 డి.కో టెక్నీషియన్లు వైద్య సలహాలను అందజేసి వారికి కావలసిన మందులను సూచించడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరంలో ప్రముఖ మణిపాల్ హాస్పిటల్ కు చెందిన డాక్టర్ల బృందంతో పాటు టెక్నీషియన్ల బృందం నర్సులు ఈ క్యాంపులో సేవలందించడం జరిగిందని అలానే ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ కార్యనిర్వాహక కమిటీ సభ్యులు అడుసు మల్లి ప్రభాకరరావు, సయ్యద్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## సెలవు దినం విహారయాత్ర విషాదయాత్రగా మారింది వారికి



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం సూర్యలంకకు గుంటూరు పట్టణానికి చెందిన విద్యార్థులు విహారయాత్రకు వచ్చి సముద్రం నందు స్నానమాచరిస్తున్న సమయంలో ఒక్కసారిగా వచ్చిన రాకాశి అలలకు ఇద్దరూ యువకులు ప్రమాదానికి గురై కొట్టుమిట్టాడుతూ ఉండగా పర్యాటకులు ఇచ్చిన సమాచారం మేరకు మెరైన్ పోలీస్ అప్రమత్తమై ఒక యువకుడు మహమ్మద్ ఆరిఫ్ హుస్సేన్‌ను కాపాడగలిగారు. ఇంకో యువకుడు గుంటూరు కొత్తపేటకు చెందిన రిషి కళ్యాణ్ కనపడకు ండా పోయి కాసేపటికి శవమై ఒడ్డుకు చేరాడు. విహార యాత్రకు వచ్చిన వారిలో ఠాగూర్ రెడ్డి భరత్, హనీఫ్, ఇర్ఫాన్, షాహిద్, రోహిత్ రెడ్డి.

## ఎమ్మెల్సీ ఓట్లపై నాయకులందరూ కలిసి పని చేయాలి



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: టిడిపి జనసేన బిజెపి నాయకులు సముష్టుగా కలిసి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు భారీ మెజార్టీతో గెలుపొంది విధంగా కృషి చేయాలని ఎమ్మెల్సీ ఓట్ల పరిశీలకుడు కనగాల మధుసూదన్ అన్నారు. రాష్ట్ర రెవిన్యూ రిజిస్ట్రేషన్ స్టాంపులు శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ ఆదేశాలతో ఆదివారం ఎమ్మెల్సీ ఓట్ల పర్యవేక్షణలో భాగంగా మండల నాయకులను కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉంటారు. కావున వచ్చే నెల 6 తేదీ తో ఓటు ఆన్లైన్ చేసుకునే ప్రక్రియ ముగిస్తుంది కనుక మండలంలోని నాయకులం దరూ ఎమ్మెల్సీ ఓటు పై శ్రద్ధ చూపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దివి రాంబాబు, చెరుకుపల్లి టౌన్ టిడిపి అధ్యక్షులు నాగుల పున్నారావు, బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి విస్సంశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత షుగరు వైద్య శిబిరానికి విశేష స్పందన

- 1193 మందికి ఉచిత వైద్య పరీక్షలు
- మందులు ఉచితంగా పంపిణీ
- అల్పాహారం, తాగునీటి వసతుల ఏర్పాటు



చీరాల, మేజర్‌న్యూస్: వాడరేవు శ్రీశ్రీశ్రీ రామానంద ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆశ్రమం ఆవరణలో షుగరు ఉచిత వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. వైద్య శిభిరంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 1193 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు చేశారు. నెలకు సరిపడు మందులు ఉచితంగా అందజేసినట్లు ఆశ్రమ మేనేజర్ నారాయణం సురేష్ తెలిపారు. శిబిరానికి హాజరైన వారందరికి అల్పాహారం, తాగునీరు, ఇతర సహాయక ఏర్పాట్లు చేశారు. కేవలం మందులపై ఆధారపడవద్దని వైద్యులు చెప్పారు. జీవన విధానం, ఆహారపు అలవాట్లు మార్చుకుంటే షుగర్ నియంత్రణలో ఉంటుందని సూచించారు. మానసిక ఆందోళన తగ్గించుకోవాలని చెప్పారు. ప్రతి రోజు ఉద యం, సాయంత్రం వ్యాయామం అలవాటు చేసుకోవాల ని చెప్పారు. క్యాంపులో డాక్టర్ ఎం రాజరాజేశ్వరి, డాక్టర్ కమలా రాజేశ్వరి, డాక్టర్ లలిత్ ప్రకాష్, డాక్టర్ పేట శ్రీకాంత్ వైద్య పరీక్షలు చేశారు. ట్రస్ట్ ఉపాధ్యక్షులు కె.కృష్ణారావు, సాయి ఫణికిషోర్, చందన, కామేశ్వరరావు, ఎంజి శంకరరావు, బసవరావు, కుమార్, ఎ సురేష్, మిత్ర ల్యాబ్ వలి, గోపాల్, వాడరేవు స్కూల్ విద్యార్థులు, ఉపా ధ్యాయులు, చీరాల మహిళా కళాశాల విద్యార్థులు రోగు లకు ఆహారం, తాగునీటి వసతులు, సహాయక ఏర్పాట్లు చేశారు.

# ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయాలి




గిద్దలూరు, మేజర్‌న్యూస్: భవన నిర్మాణ కార్మిక సంఘం గిద్దలూరు మండల విస్తృతస్థాయి సమావేశం స్థానిక యుటిఎఫ్ కార్యాలయం నందు కె నారాయణ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి బి.నర్సింహులు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల అప్పుడు ఉచిత ఇసుకను అమలు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇసుక లేకపోవడంతో గిద్దలూరు ప్రాంతంలో భవన్ నిర్మాణ కార్మికులకు పనులు లేక ఆర్థికం గా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇసుకను జీఎస్టీలో కలపడంతో వ్యాపారంగా మారిందని ప్రైవేటు ఏజెన్సీలకు ఇసుకను ఇవ్వకుండా ప్రభుత్వమే నిర్వహించి భవనలు కట్టుకునేందుకు ఉచితంగా ఇసుకను ఇవ్వాలని అన్నారు. కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలను కొనసాగించాలని కొత్త కార్డులు, పాత కార్డులు రెన్యువల్ చేయాలని కార్మికునికి ప్రమాదవశాత్తు ప్రమాదం జరిగితే ఆదుకునే విధంగా సంక్షేమ బోర్డు పథకాలు కొనసాగించాలని అన్నారు. అనంతరం గిద్దలూరు మండలం భవన నిర్మాణ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. భవనిర్మాణ కార్మిక సంఘం గిద్దలూరు మండల అధ్యక్షుడిగా కె.నారాయణ ఉపాధ్యక్షు డిగా ఎస్కే మహమ్మద్ గౌస్, కార్యదర్శిగా వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శిగా డి.శ్రీ నివాసులు, సిహెచ్ రాంబాబు, మద్దిలేటి కమిటీ సభ్యులుగా బి.నర్సింహులు, టి.ఆవులయ్య, ఎస్కే మహమ్మద్ బాషాలను ఏకగ్రీవంగా ఎన్నుకోవ డం జరిగింది.

# 28 నుంచి సివిల్ సర్వీస్ ఉద్యోగులకు క్రీడ పోటీలు



బాపట్ల మేజర్ న్యూస్: విజయవాడ క్రీడా ప్రాధికార సంస్థ వైస్ ఛైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశానుసారం జిల్లా కలెక్టరు ఉత్తర్వుల మేరకు ది.28-10-2024 - ది.30-10-2024వ తేదిలలో జిల్లాలోని ప్రభుత్వ సివిల్ సర్వీస్ ఉద్యోగులకు (పురుషులు, మహిళలు) ఈ క్రింది ఇచ్చిన క్రీడాంశాల్లో జిల్లా స్థాయి ఎంపికలు జరుగును. 1) 28-10-2024 క్రీడాంశములుఅథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బాస్కెట్ బాల్,క్యారమ్స్, చెస్, క్రికెట్, ఫుట్ బాల్, ఖో -ఖో బెస్ట్‌ఫిజిక్ వేదిక ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్, బాపట్ల,2) 29-10-2024 క్రీడాంశములు అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బాస్కెట్ బాల్,క్యారమ్స్, చెస్, క్రికెట్, ఫుట్ బాల్, ఖో -ఖో బెస్ట్ ఫిజిక్ వేదిక ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్, బాపట్ల 3) 30-10-2024 క్రీడాంసములు హాకీ, కబడ్డీ, టెన్నిస్, పవర్ లిఫ్టింగ్, వెయిట్‌లిఫ్టింగ్, టేబుల్ టెన్నిస్, వాలీ బాల్, రెస్లింగ్,స్విమ్మింగ్యూజిక్, డా న్స్, షార్ట్ ప్లే. వేదిక ఆర్ట్స్ కాలేజీ గ్రౌం డ్, బాపట్ల.జిల్లాస్థాయి లో ఎంపికైన వారిని నవంబరు 6 నుండి 9 వరకు జరుగు రాష్ట్ర స్థాయి పోటీ లకు పంపబడును. రాష్ట్ర స్థాయి లో ఎంపికైన వారిని జాతీయ స్థాయి సివిల్ సర్వీసెస్ ఉద్యోగుల క్రీడా పోటీలకు ఆంధ్రప్రదేశ్ తరపున హాజరవు తారు. పైన తెల్పబడిన క్రీడాంశాలలో పాల్గొనదలచిన గుంటూరు జిల్లా సివిల్ సర్వీస్ ఉద్యోగులు పైన తెల్పబడిన తేదీలలో సంబందిత దృవపత్రాల (డిపార్ట్ మెంట్ ఐడి కార్డ్స్) తో ఆర్ట్స్ కాలేజి గ్రౌండ్, క్రీడా వికాస కేంద్రం బాపట్ల జిల్లా క్రీడాభివృద్ధి అధికారివారి వద్దకు పైన తెల్పిన తేదీలలో ఉదయము గం.9.00 లకు హాజరు కాగలరు. ఈ అవకాశాన్ని జిల్లాలో ఉన్న సివిల్ సర్వీస్ క్రీడాకారులు సద్వినియోగ చేసుకోవాలని బాపట్ల జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి కె. పాల్ కుమార్ కోరారు. మరింత సమాచారము కొరకు 9290667994 చరవాణి ద్వారా తెలుసుకోవాలన్నారు.

# జానపద కవి సార్వభౌమ కొసరాజు 37వ వర్ధంతి సభ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: తెలుగు సినీ సాహిత్యాన్ని చక్కటి జానపద గీతా లతో జనరంజకం చేసిన కవి కొసరాజు అని రావూరి నరసింహ వర్మ కొనియాడారు. బాపట్ల జమేదారు పేటలోని సాహితీ భారతి కార్యాలయంలో జరిగిన కొసరాజు 37వ వర్ధంతి సభకు నరసింహ వర్మ అధ్యక్షత వహించారు. కొసరాజు బాపట్ల సమీపంలోని కర్లపాలెం మండలంలోని చింతయపాలెంలో జన్మించారన్నారు. అప్పి కట్ల గ్రామంలో విద్యా బుద్ధులు నేర్చారని, వారు 200 సిని మాలకు దాదాపు వేయి కి పైచిలుకు పాటలు రచించారని తెలియజేశారు. మర్రి మాల్యాద్రి రావు మాట్లాడుతూ కొసరాజు కవి రత్న, జానపద కవి సార్వభౌమ, రఘుపతి వెంకటరత్నం నాయుడు వంటి బిరుదులతో సత్కరింపబడ్డారని తెలి యచేశారు. వారు చక్కటి సందేశాత్మక పాటలు రచించారన్నారు. సమాజంలోని దురలవాట్లను హాస్య భరితంగా వ్యం గ్యాత్మకంగా సున్నితంగా విమర్శించారని తెలియజేశారు. ఆదం షఫీ మాట్లాడుతూ కొసరాజు మత్తు వదలరా నిద్దుర, ఏ నిమిషానికి ఏమి జరుగునో, జయంబు నిశ్చయంబురా,ఏరువాక సాగారో, అయ్యయ్యో జేబులో డబ్బులు పోయెనే, సరదా సరదా సిగరెట్టు, టౌను పక్కకెళ్లొద్దురో డింగిరి, వంటి పాటలు రచించి పండిత పామరులందరినీ అలరించార న్నారు. ఈ సభలో ప్రజాకవి డాక్టర్ శ్రీనివాస్, ఎం జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్ర మూర్తి, పువ్వాడ వెంకటేశ్వర్లు, కే కాళిదాసు తదితరులు కొసరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

## రక్తదానం చేద్దాం ప్రాణదాతలవుదాం



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా యర్రగొండపాలెం పోలీస్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ఏర్పా టు చేసినట్లు ఎస్సై పి.చౌ డయ్య తెలిపా రు. రక్తదానం ప్రాణదానం తో సమాన మని ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణ దా తలుగా మారాలని పిలుపు నిచ్చారు. మండలంలోని యువత, రక్తదాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని అయన కోరారు.

## వివాహ వేడుకలో ముత్తుముల కృష్ణ కిషోర్‌రెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీకూడుమ హరనాధ కల్యాణ మండపంలో పట్టణానికి చెందిన పోలేపల్లె సో మయ్య కుమార్తె లాస్య లహరి, రేవం త్‌లకు జరిగిన వివాహ కార్యక్రమ ంలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తు ముల కృష్ణ కిషోర్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వది ంచి శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ కార్యక్రమ ంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలలో కదిరి పార్థసారధి



సిఎస్ పురం, మేజర్‌న్యూస్: పట్టణంలో ని ఆర్‌యంయస్ కళ్యాణ మండపం నందు పట్టణానికి చెందిన ముస్లింమైనారిటీ ప్రము ఖులు షేక్ రహమత్ జానీ కుమార్తె అఫ్రిన్ షేక్ కరీముల్లా వివాహ వేడుకలలో కదిరిబాబురావు విద్యాసం స్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్థసారథి పాల్గొని ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి పార్థసారథి వెంట వ్యవసాయ, ఉద్యాన కళాశాలల డీన్స్ డాక్టర్ పి.రఘు పతి, డాక్టర్ పి.వీరన్నగౌడ్, పలువురు స్థానికులు పాల్గొన్నారు.





# నా ఎదుగుదలకు ఒంగోలు దిక్సూచి



(మొదటి పేజీ తరువాయి)

అతనిని ఈ స్థాయికి తెచ్చిందని అభినందించారు. దినకర్ తనకు మంచి మిత్రుడు అన్నారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ మాట్లాడుతూ బిజెపి, టిడిపి, జనసేన పార్టీలకు కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో శరవేగంగా పనిచేస్తుందన్నారు. ఏపీ 20 సూత్రాల పథకం అమలు చైర్మన్గా ప్రకాశం జిల్లా వాసి లంక దినకర్‌కు ఇవ్వటం ఆనందంగా ఉందన్నారు. ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ శ్రీమన్నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమ పార్టీలు కూటమి ఏర్పాటు చేసుకోక ముందే తనతో అర్ధరాత్రి వరకు ఓటమి ఏర్పాటులో ఉన్న అవకాశాలు, లోపాల గురించి ప్రతిరోజు చర్చించేవారని, దినకర్ లోతైన పరిశీలకుడని ఆ సమయంలోనే తెలిసిందన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షులు శివారెడ్డి మాట్లాడుతూ మంచి పట్టున్న నాయకులకు బిజెపిలో ఎల్లప్పుడూ మంచి చేయూత ఉంటుందన్నారు. అందుకు నిదర్శనం దినకర్ అన్నారు. బాపట్ల జిల్లా బిజెపి ఇన్చార్జ్ పివి కృష్ణారెడ్డి మాట్లాడుతూ దినకర్ మంచి చురుకైన ఆలోచనలు కలిగిన వ్యక్తి అన్నారు. తన ఆలోచనలు ఎల్లప్పుడూ అభివృద్ధివైపే ఉండటం ఆహ్వానించదగ్గ విషయం అన్నారు. బిజెపి ఒంగోలు నియోజకవర్గం కన్వీనర్ యోగయ్య యాదవ్ మాట్లాడుతూ దినకర్ తన ఆలోచనలను, ఆచరణలో పెట్టడం వల్లనే నేడు ఈ స్థాయికి ఎదిగారన్నారు. రవి ప్రియ మాల్ అధినేత, జనసేన పార్టీ నాయకులు కంది రవిశంకర్ మాట్లాడుతూ దినకర్ తండ్రి బోసుతో తనకు మంచి సన్నిహిత సంబంధం ఉందన్నాడు. దినకర్ తన కళ్ళ ముందే ఎదిగిన గొప్ప నాయకుడు అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంకా ప్రముఖ న్యాయవాది నాగిశెట్టి మోహన్ దాస్,



ఆడిటర్ కే.రాజేష్, ప్రముఖ పారిశ్రామికవేత్త సిద్ధా హనుమంతరావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమ్మి నరసింగరావు, బిజెపి జాతీయ కౌన్సిల్ మెంబర్ శాసనాల సరోజనమ్మ, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులు, టిడిపి నాయకులు కొఠారి నాగేశ్వర రావు, అనంతమ్మ, కపిల్ బాషా, శ్రీ హర్షిని విద్యాసంస్థల అధినేత గోరంట్ల రవికుమార్ తదితరులు లంక దినకర్‌ను ఆత్మీయంగా, ఘనంగా సత్కరించారు. వీరితోపాటు జిల్లా నలుమూలల నుండి వచ్చిన పలువురు దినకర్‌ను ఘనంగా సత్కరించారు.

## ఘనంగా టీడీపీ నాయకుడు వీరిశెట్టి సురేష్ జన్మదిన వేడుకలు

పొదిలి, మేజర్‌న్యూస్: మండల టీడీపీ నాయకులు, అత్యంత ఆప్తుడు, చిరునవ్వుతో అందరిని పలకరించే 9వ వార్డు కన్వీనర్ సురేష్ జన్మదిన వేడుకలు విశ్వనా థపురం కాలేజీ రోడ్డులోని తన షాప్ దగ్గర స్నేహితుల మధ్యలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సురేష్ జీవితంలో ఉన్నత పదవులు అధిరోహించాలని, మరెన్నో జన్మదిన వేడుకలు జరుపకోవాలని నాయకులు, స్నేహితులు తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## డేట్ అయిపోయిన ఓఆర్‌ఎస్ ప్యాకెట్స్ కలకలం



మర్రిపూడి, మేజర్‌న్యూస్: మండలంలోని జువ్విగుంట గ్రామంలోని కరెంట్ ఆఫీస్ దగ్గర సంఘటన డేట్ అయి పోయిన ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు కంప చెట్లలో ప్రత్యక్షమయ్యాయి. డేట్ అయిపోయిన ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను చిల్ల చెట్లలో పడేశారు. ఎక్సపీరిడ్ డేట్ అయిపోయిన ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను పశువులు, జంతువులు తింటే తప్ప ని ప్రమాదమని స్థానికులు అంటున్నారు. ఎక్సపీరిడ్ డేట్ అయిపోయిన ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను దగ్ధం చేయకుండా నిర్లక్ష్యంగా చెట్లలో పడేశారన్నారు. మండలంలోని ఏ ప్రభుత్వ వైద్యశాల నుండి తీసుకొచ్చి చిల్లచెట్లలో డేట్ అయిపోయిన ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను పడేసిన వారిపై విచారణ జరపాలని గ్రామస్తులు కోరారు.

## తిరుమలనాథస్వామికి యాంప్లిఫైర్ బహుకరణ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అయ్యలూ రివారిపల్లె గ్రామానికి సమీపంలో తిరుమలకొండలో వెలసిన అతిపురాతన దేవస్థానం శ్రీదేవి భూదేవి సమేత తిరుమలనాథస్వామి దేవస్థానంకు జినుగువారిపల్లె గ్రామానికి చెందిన పత్తిపెదవెలుగొండయ్య సతీమణి జయ మ్మ సుమారు 9వేల రూపాయల విలువగల భగవ ద్గీత భక్తిశ్లోకాలు తెలిపే మైకు, యాంప్లిఫైర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం సిబ్బంది పి.రామ్మూర్తి దాతలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతల కుటుంబసభ్యులు, పలువురు భక్తులు ఉన్నారు.



## నూర్ మహమ్మద్‌కి నివాళులర్పించిన ఎమ్మెల్యే చంద్రశేఖర్



యర్రగొండపాలెం, మేజర్ న్యూస్: పట్టణంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరు యువకులు మొగల్ ఆఫ్రోజ్ బేగ్ భౌతికకా యాన్ని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్ర శేఖర్ సందర్శించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. నూర్ మొహ మ్మద్(వైసీపీకార్యకర్త) భౌతిక కాయాన్ని సందర్శించి జనాజా(పాడే) శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ మోశారు.

## విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

మార్టూరు, మేజర్‌న్యూస్: ఆర్సి హెచ్వైడి నార్త్ వారు 'వెల్జన్ సైకిల్ ప్రాజెక్ట్'లో బాలికలకు సైకిల్ పంపిణీ కార్యక్రమం లో భాగంగా మన క్లబ్‌నకు 5 సైకిళ్లను పంపిణీ చేశారు. అవి వలపర్ల, మార్టూ రు, గన్నవరం, బల్లికురవ పాఠశాలలోని విద్యార్థినిలకు యేర్పాటు చేశారు. ఆదివారం గుంటూరు నుండి మార్టూరు కు చేర్చారు. వాటిని క్లబ్ సభ్యులు అందరి సమక్షంలో ఎఫర్ట్ఆ ఫీసు వద్ద గుర్తించిన విద్యార్థినిలకు పంపిణీ చేశా రు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు యం.కోటేశ్వరరావు, కార్యదర్శి యం.సాంబశివరావు, జే.వి.మోహన్ రావు, ఐ.ఆం జనేయులు, సి.హెచ్.నాగేశ్వర్రా వు, యం. ఈశ్వర్ ప్రసాద్, షేక్. ఖాజా హుస్సేన్, కే.వేణు, జి.రవి కుమార్, కే.రావిబాబు, పి.లక్ష్మీనారాయణ, సిహె చ్ బసవరాములు, పి.సుబ్బారామయ్య మొదలగు వారు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంధాలయంలో చదవడం మాకిష్టం



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఆదివారం చదవటం మా కిష్టం కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఉప గ్రంథ పాలకురాలు బొమ్మల కోటేశ్వరి ముందుగా పిల్లలతో పుస్తక పఠనం చేయించారు. ఈ కార్యక్రమానికి ఫ్యాకల్టీలుగా వచ్చినటువంటి జాలాది మోహన్ (వ్యక్తిత్వ వికాసకులు, ఉపాధ్యా యులు, కవి, రచయిత, సోషల్ వర్కర్), లింగిశెట్టి అశోక్ కుమార్, (మాస్టర్ ఇన్ కంప్యూటర్ సైన్స్ లెక్చరర్), షిర్డీ సాయి రాం (పర్సనాలిటీ డెవలప్మెంట్, స్పీడ్ మ్యాథ్స్) వారు పిల్లల కు మోటివేషన్ కథలు చెప్పి, పిల్లలతో సొంతంగా కథలు చెప్పించటం జరిగింది. తదుపరి జాలాది మోహన్ పిల్లలకు డ్రాయింగ్ క్రయాన్స్, పెన్సిల్స్ బహుమతిగా ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది కె.సంపూర్ణమ్మ, డి.సందీప్, పి.ఇమ్మానుయేలు, పాఠకులు పాల్గొన్నారు.



## రోటరీ క్లబ్ ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

పంగులూరు, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ పంగులూరు ఆధ్వర్యంలో సమాజానికి అవసరమైన ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు, వాటిలో ముఖ్యంగా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పంగులూరు రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు షేక్ కాలేశావని, బి వీరనారాయణ తెలిపారు. మండల కేంద్రం పంగులూరులోని రోటరీ క్లబ్ ఆవరణలో ఆదివారం పెదకాకాని శంకర్ నేత్రాలయ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ రూతుజా వారి బృందం 61 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, వారిలో 40 మందికి శుక్లాం ఆపరేషన్ చేయాలన్నారు. వారందరికీ రోటరీ క్లబ్ తరపునే శంకర్ నేత్రాలయ వద్ద ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ ప్రెసిడెంట్ షేక్ కాలేషా వలి, సెక్రెటరీ బత్తుల వీరనారాయణ, రోటరీ బాధ్యులు చిలుకూరి వీరరాఘవయ్య, రాయిని రామారావు, గుర్రం ఆంజనేయులు, గరిమిడి జగన్మోహన్రావు, పోలిశెట్టి సీతారామయ్య పలువురు రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి మాజీ సైనికుల సమావేశంలో తాండ్ర



బాపట్ల మేజర్ న్యూస్: ఒక రాష్ట్రం ఒక్కటే అసోసియేషన్ అనే నినాదంతో కడపలో ఏర్పాటు చేయబడిన అతి పెద్ద రెండవ రాష్ట్ర స్థాయి మాజీ సైనికుల సమావేశంలో పాల్గొని తన సూచనలు సలహాలను వివరిస్తున్న బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబ శివరావు. ఈ సందర్భంగా ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ, కడప జిల్లా అధ్యక్షులు లక్ష్మి నారాయణ, గౌరవ అధ్యక్షులు రాముడు సారథ్యంలో ఏర్పాటు చేయబడిన రాష్ట్ర స్థాయి రెండవ సమావేశానికి పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాజీ సైనికుల ప్రతినిధులు మాజీ సైనిక అతిరథ మహారథులు హాజరు అవ్వటం సంతోషదాయకం అని తెలియజేశారు.రాష్ట్ర స్థాయి లో మెజారిటీ అసోసియేషన్ ల ఆమోదంతో ఒక పటిష్ఠమైన అసోసియేషన్ ఏర్పాటు చేసుకున్నప్పుడే మాజీ సైనికుల సంక్షేమం కోసమే కాకుండా ప్రతి మాజీ సైనికుని సమస్యలను తీర్చే విధంగా పోరాటాలు చేయటానికి ఆస్కారం ఉండటమే కాకుండా ప్రతి మాజీ సైనికుని కుటుంబానికి కూడా భరోసాగా ఉంటుంది అని తెలియజేశారు. ఇందుకు సహకరిస్తున్న ప్రతి మాజీ సైనిక పెద్దలకు అసోసియేషన్‌ల ప్రతినిధులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియ జేశారు. కార్యక్రమంలో వివిధ జిల్లాల నాయకులతో పాటు బాపట్ల ప్రతినిధులు పుట్టా ఆది శేష రెడ్డి, సుంకర శేషగిరి రావు, రుక్మధర రావు లు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం



మద్దిపాడు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని దొడ్డవరప్పాడు గ్రామం నందు గ్రామ సచివాలయ ఆవరణలో గ్రామ టి.డి.పి నాయకులు గోరంట్ల చిరంజీవి మరియు టిడిపి కార్యకర్తలు ఆధ్వర్యంలో ఒంగోలు నగరానికి చెందిన స్మార్ట్ విజన్ కంటి హాస్పటల్ వారి సహకారంతో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 120 మందికి ఉచితంగా కంప్యూటర్ ద్వారా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అవసరమైన వారికి స్మార్ట్ విజన్ ఐ హాస్పిటల్ వారు ఉచితంగా కంటి శుక్ల ఆపరేషన్లు నిర్వహిస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గోరంట్ల చిరంజీవి, గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు స్మార్ట్ విజన్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

మద్దిపాడు, మేజర్‌న్యూస్: గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో జాతీయ రహదారిపై గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని కోష్టాలు సెంటర్ దగ్గరలో ఉన్న ఇండియన్ పెట్రోల్ బంక్ వద్ద నేషనల్ హైవేపై నడుచుకుంటూ వెళుతున్న వ్యక్తిని గుర్తు తెలియని వాహనం అతివేగంగా ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. మృతుడును గుర్తుపట్టి వివరాలు తెలిసినట్లయితే మద్దిపాడు పోలీస్ స్టేషన్కు తెలియపరచాలని పోలీస్ అధికారులు తెలిపారు.

## బాధితులకు అండగా సీఎం సహాయనిధి

చీరాల, మేజర్‌న్యూస్: అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిది అండగా నిలుస్తుందని చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య అన్నారు. చీరాల నియోజకవర్గం పేరాల వాస్తవ్యులు చెంచు ప్రసాద్ రూ.1,06,609లు పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన అల్లాది శివకుమారి రూ.1,88,478లు రావూరిపేట గ్రామానికి చెందిన మీనా కుమారి రూ.1,48,636లు పుల్లరి పాలెం గ్రామానికి చెందిన రామచంద్రరావు రూ.62,572లు సాల్మన్ సెంటర్ పంచాయతీకి చెందిన జయకృష్ణ రూ.1,06,609లు మొత్తం కలిపి రూ.6,26,967 లు చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుం దని మెరుగైన వైద్య నిమిత్తం వివిధ ప్రైవేట్ వైద్యశా లలో చికిత్స పొందిన బాధితులకు వారు చెల్లించిన నగదు రసీదులను ముఖ్యమంత్రి సహాయనిధికి దర ఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం క్షతగాత్రులకు ముఖ్యమంత్రి సహాయ నిధిని కూటమి ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతో పాటు మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆలోచన విధానంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని ఆయన సేవలు రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతున్నాయి అన్నారు. ముఖ్యమ ంత్రి సహాయ నిధి అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్యకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.



## పేదలకు కొండంత ఆసరా సీఎం రిలీఫ్ ఫండ్

కనిగిరి, మేజర్‌న్యూస్: ఆపద సమయాల్లో అత్యవసరంగా అప్పుచేసి వైద్యం చేయించుకున్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత భరోసాగా నిలుస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. స్థానిక అమరావతి గ్రౌండ్‌లో వివిధ అనారోగ్య కారణాలతో ప్రయివేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న 6 కుటుంబాలకు సీయం రిలీఫ్ ఫండ్ క్రింద మంజూరైన 5,95,886 రూపాయలు చెక్కులు లబ్ధిదారులకు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గంలో వైద్యం కోసం ఏ ఒక్కరూ ఇబ్బంది పడకూడదు అనే ఆశయంతో పని చేస్తున్నానని అన్నారు. ఆర్థికంగా ఇబ్బంది పడుతూ ప్రైవేట్ వైద్యశాలలో లక్షలు ఖర్చు చేసి వైద్యం చేయించుకున్న లబ్ధిదారులందరిని ఆదుకునేందుకు చంద్రబాబు ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



## పథకాలు అమలు చేయకుంటే పోరాటాలు చేస్తాం

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఐదు నెలలవుతున్న సంపూర్ణంగా పథకాలు అమలు చేయలేకపోతున్నారని సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు జెల్డీ భాగ్యశ్రీధర్ అన్నారు. బాపట్ల పట్టణం శృంగారపురం సిపిఐ పార్టీ జిల్లా కార్యాలయం నందు జరిగిన జనరల్ బాడీ సమావేశం సీనియర్ నాయకులు మామిడి బత్తుల అశోక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా సీనియర్ నాయకులు జెల్డీ భాగ్య శ్రీధర్, కార్యదర్శి పక్క వెంకట రామకృష్ణ రెడ్డి, న్యాయవాది కనకారెడ్డి, ఆసోది కృష్ణారెడ్డి, కోట నాగరాజు హాజరయ్యారు. ఈ సమావేశం లో వారు మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 5 నెలలు గడిచిపోయినప్పటికి పేదలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలు లో జాప్యం జరుగుతున్నదన్నారు. వృద్ధాప్య పెన్షన్ మినహా మరి ఏ పథకం అమలు చేయలేకపోతున్నారని మహిళలకు ఉచిత బస్సు పథకం కాలయాపన చేస్తున్నారని ప్రారంభించడానికి, యువతకు ఉద్యోగ కల్పనలో జాప్యం జరుగుతుందని అప్పటివరకు ప్రతి నిరుద్యోగికి బృత్తి 3000 రూపాయలు ఇవ్వాలని, అడక్కుండానే వాలంటీర్లకి 10000 చేస్తామని ప్రగల్బాలు పలికి వారి ఊసే ఎత్తట్లేదని, వారిని మళ్లీ విధుల్లోకి తీసుకోవాలని లేని పక్షంలో సిపిఐ పార్టీ ఉద్యమాల ద్వారా వాలంటీర్లకు అండగా నిలబడి న్యాయం జరిగే వరకూ పరాటం చేస్తామని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు పరిచేంతవరకు సిపిఐ పార్టీ నిరంతరం పోరాడుతూనే ఉంటుందని హెచ్చరిం చారు.పేదలకు నివాస స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 18వ తేదీన సిపిఐ, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సచివాలయాల ముందు ధర్నాలు జయప్రదానికి శ్రేణులు కృషి చేయాలని కోరారు.




## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు దోర్నాల విద్యార్థి ఎంపిక

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుచున్న యు.మౌర్య చంద్ర సిద్ధార్థ (9వ తరగతి) స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరి గిన జిల్లా స్థాయి అండర్ -17 క్యాటగిరి అథ్లెటిక్స్ ఈవెం ట్స్ 'హై జంప్' పోటీల్లో ప్రాతినిథ్యం వహించి, అద్భు తమైన ప్రతిభను కనపరిచి రాష్ట్ర స్థాయి 'అథ్లెటిక్స్ ఛాంపి యన్ షిప్' పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.వి.నారాయణరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్స్ పి.రామా నాయక్, హెచ్.రామానాయక్ తెలిపారు. ఈ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపిక కార్యక్రమం ఎస్.జి.ఎఫ్ జిల్లా కార్యదర్శి హాజీరా బేగం వారి పర్యవేక్షణలో ఈ నెల 25వ తేదిన టి.ఆర్.ఆర్ జూనియర్ కళాశాల, కందుకూరు నందు అథ్లెటిక్స్ ఈవెంట్స్ 'హై జంప్' క్రీడా పోటీల్లో పాల్గొని ద్వితీయ స్థానం నిలిచి రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ క్రీడా పోటీలకు మౌర్య చంద్ర సిద్ధార్థ ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయి 'అథ్లెటిక్స్ ఈవెంట్స్ క్రీడా పోటీలు' వచ్చే నెల నవంబర్ 3, 4వ తేదీ వరకు కె.ఆర్.స్టేడియం, శ్రీకాకుళం జిల్లాలో జరగనున్న అథ్లెటి క్స్ క్రీడా పోటీల్లో యు.మౌర్య చంద్ర సిద్ధార్థ ప్రాతినిథ్యం వహించనున్నారు. జిల్లా స్థాయి అథ్లెటిక్స్ క్రీడా పోటీల్లో ప్రతిభను ప్రదర్శించి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి మౌర్య చంద్ర సిద్ధార్థను, రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల కు తీర్చి దిద్దిన ఫిజికల్ డైరెక్టర్స్ పి.రామా నాయక్‌ని, హెచ్. రామా నాయక్‌ని పాఠశాల ప్రధానోపా ధ్యాయులు యస్.వి.నారాయణరెడ్డి. స్టాఫ్ సెక్రటరీ వి.నాగమూర్తి, సీనియర్ ఉపాధ్యాయులు విజయ మాణిక్యం, అనసూయ దేవి, కిరణ్ కుమార్, పోలయ్య, మీటే నాయక్, వెంకట శివ కుమారి, చంద్రమౌళి, శిరీష రాణి, ఆంజనే యులు, ఆవులయ్య, లక్ష్మీనారాయణ,ఉపాధ్యాయ బృందం, ఉపాధ్యాయేతర సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని హర్షం వ్యక్తం చేస్తూ, అభినందనలు తెలియజేశారు.



## కాపు సంఘం కరపత్రం ఆవిష్కరణ

ఒంగోలు, మేజర్‌న్యూస్: కాపు సంఘం ప్రకాశం జిల్లా కార్యాలయం రామ్ నగర్ ఒంగోలు నందు ప్రకాశం జిల్లా, కాపు సంఘం అధ్యక్షుడు, కొక్కిరాల సంజీవ కుమార్ ఆధ్వర్యంలో కాపు కార్తీక వనభోజన మహో త్సవ ఆహ్వాన కమిటీ ఏర్పాటు కొరకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నందు బ్రోచర్ ప్రారంభిం చి, ఏకగ్రీవంగా 9టీమ్‌లుగా 36మంది సభ్యులతో ఆహ్వాన కమిటీ ఏర్పాటు చేశారు. అనంతరం ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు సమక్షంలో ఎద్దు శశి కాంత్ భూషణ్ కాపుల గురించి, కాపులకు ఇచ్చే నామినేటెడ్ పదవుల గురించి మాట్లాడిన మాటలను "కాపు సంఘం" ప్రకాశం జిల్లా తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మీరు ప్రక్కన ఉండి మీరు అతనిని అపకపోవటం మాకు చాలా బాధాకరం. శశికాంత్ భూషణ్ ఏ అధికా రంతో, ఏవరిఅండతో కాపులకు ఇచ్చే పదవులు గురించి మాట్లాడారు, కాపుల గురించి ఇంకొక సారి మాట్లాడితే తీవ్రపరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావుకి కాపు సంఘం ప్రకాశం జిల్లా తరుపున తెలియజేయునది కూటమి ప్రభుత్వం ఏర్పా టుకొరకు కాపుకులం 90శాతం ఓట్లు వేసి రాష్ట్రంలో, జిల్లాలో, ఒంగోలు నియోజకవర్గంలో గెలుపు కోసం కష్టపడి కృషి చేశాము. గతంలో బాలినేని శ్రీనివాసరెడ్డి తనకోసం కష్టప డి పనిచేసిన కాపు సింగరాజు వెంకట్రావు కుటుంబానికి వుడా ఛైర్మన్ ఇచ్చారు. ఈ సమావే శంలో కాపు సంఘం నాయకులు తంజావూరు శ్రీనివాస మూర్తి, కొప్పొలు శ్రీనివాసరావు, నరహరి సాంబయ్య, వల్లంశెట్టి ఆంజనే యులు, అయినాబత్తిన గోపి కృష్ణ, పార్శం వెంకటస్వామి, నారపుశెట్టి రామ్మోహన్, తోటకూర చిన్న వెంకట్రావు, పూల శ్రీను, మిరియాల శ్రీనివాసరావు, చింతపల్లి నారాయణ, మేకల నారాయణ, ఆలూరి శ్రీహరి, కోడె నాగరాజు, శేఖర్, కుదించారు బాల సుబ్ర మణ్యం, నున్నా జానికి రామ్, రాయళ్ళ వెంకట్రావు, దూడల బ్రహ్మయ్య, నూకల రామకృష్ణ, రావెళ్ళ రాఘవ తదితరులు పాల్గొన్నారు.



## శుభాకార్యాల్లో గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: ముండ్లమూరు మండలంలోని శుభ కార్యక్రమానికి దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. పూరిమెట్ల గ్రామంలో టిడిపి నాయకులు నిండిగంటి నారాయణ, కమలమ్మ కుమార్తె నిహారిక ఓణీల బహుకరణ వేడుకకు హాజరై చిన్నారిని దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టిడిపి యువనా యకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ముండ్లమూరు మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీను, మండలం, పూరిమెట్ల గ్రామంలోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకు లు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## హిందూధర్మ పరిరక్షణకే విశ్వహిందూ : నంది రెడ్డి సాయి రెడ్డి

మద్దిపాడు, మేజర్‌న్యూస్: హిందూ ధర్మ పరిరక్షణలో 60 సంవత్సరాల పథగామి విశ్వహిందూ పరిషత్ పని చేస్తుందని వివిధ సంప్రదాయాలకు కుల, వర్గ, వర్ణ ప్రాంతాలకు అతీతంగా వ్యాప్తమైనది అని విశ్వహిందూ పరిషత్ దక్షిణాంధ్ర ప్రాంత సత్సంగ వర్గ ప్రాంత అధ్యక్షులు నంది రెడ్డి సాయి రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని శ్రీ మల్లవరం వెంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపం, బ్రాహ్మణ అన్నదాన కళ్యాణ మండపం నందు విశ్వహిం దూ పరిషత్ దక్షిణ ప్రాంత సత్సంగ వర్గ 2వ రోజుశిక్షణ తరగతులను నిర్వహించగా ఆదివారం సాయంత్రం ముగిశాయి. ఈ కార్యక్రమంలో క్షేత్ర సత్సంగ ప్రముఖ పండరీ నాథ్ కేంద్రమంత్రి యక్కలి రాఘవులు, ప్రాంత సత్సంగ ప్రముఖ్ సోమ సుబ్బారావు, ప్రాంత సహ కార్యదర్శి పర్రె కోటేశ్వరరావు, రాష్ట్ర మందిర ఏవం అర్చక పురోహిత సంపర్క ప్రముఖ్ శివశంకర్, చిన్మయానంద మిషన్ స్వాత్మానంద స్వామీజీ, మహా విద్యానందగిరి మాతాజీ ఒంగోలు జిల్లా అధ్యక్షులు తూనుగుంట మల్లికార్జున్ పలు ప్రాంతాల నుంచి సత్సంగ సభ్యులు పాల్గొన్నారు.



## అడవి పల్లిపాలెంలో ఎస్ 2 నీడి ఆహార పంపిణీ

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం అడవిప ల్లిపాలెం నందు ఎస్ టూ నీడి గ్రామీణ విద్య కేంద్ర విద్యా ర్థులకు, స్థానిక బాల బాలికలకు, తల్లి తండ్రులకు ఆరోగ్య అవగాహన కార్యక్రమము పిల్లలకు బాల వర్ధక ఆహార పంపిణీ చేశారు. ఉత్తమమైన యువతను తర్ఫీదు చెయ్యటంలోకు సరిఅయిన విద్యతో పాటు ఆరోగ్య కరమైన ఆహారపు అలవాట్లు వాటీ ప్రాముఖ్యతను తెలియ చెయ్యాలనే ఉద్దేశ్య ముతో పిల్లలను చిరు తిండ్ల వైపునుంచి మళ్లించి బలమైన సహజ సిద్ధమైన ఆహార పదార్థాలను అలవాటు చేసే విధాన ములో ఏర్పాటు చేసిన కార్యక్రమము అని సంస్థ వ్యవస్థాపకులు తోట సురేష్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమములో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సురేష్ బాబు తోట, జోగి నాని, ఉల్చి శ్రీని వాస్ మరు ప్రాలు వారి పాలెం స్కూల్ అసిస్టెంట్ (స్పెషల్ ఎడ్యుకేషన్ డఫ్ అండ్ డం), యేసేమోలు, శ్రీనివాస్, ఖాజి పాలెం స్కూల్ అసిస్టెంట్ (స్పెషల్ ఎడ్యుకేషన్ అర్తీసుమ్మ్) స్థానిక ఏఎన్ఎం ఎత్రా ధన లక్ష్మి సంబంధిత ఆశ వర్కర్స్, స్థానిక నాయకులు శివ గంగు, విద్యార్థుల తల్లి తండ్రులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




## రామచంద్రాపురంలో టీడీపీ సభ్యత్వ నమోదు

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి ఆధ్వర్యంలో రామచంద్రాపురం గ్రామంలో ఒంగోలు పార్లమెంటు ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆదివారం జరిగింది.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ రూపినియన్ రామారావు, రాజశేఖర్ గ్రామ ప్రజలు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొ న్నారు. మారెళ్ళ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవడం మంచిదని తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా ఉండటమే గొప్ప వరమని పేర్కొన్నారు ప్రతి ఒక్క కార్యకర్త సభ్యత్వం నమోదు చేసుకోవాల్సిం దిగా కోరారు. అనుకోకుండా సాధారణంగా మరణించిన మట్టి ఖర్చులు కింద పదివేల రూపాయలు అలాగే ఇన్సూరెన్స్ కింద 5 లక్షలు రూపాయలు వర్తిస్తుందని చెప్పారు.



# నేతల మధ్య మాటల తూటాలు



**శనగపై ఉడుముల ఘాటైన మాటలు**

**మొన్న ఉడుముల, రెంటపల్లి నిన్న శనగ, ఉడుముల మధ్య మాటల యుద్ధం**



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఉడుముల శ్రీనివాస్ రెడ్డి పై పుల్లలచెరువు మండల టీడీపీ పార్టీ నాయకులు చేసిన వ్యక్తిగత విమర్శలపై నిప్పులు చెరిగారు రాష్ట్ర కార్యదర్శి ఉడుముల శ్రీనివాస్ రెడ్డి. గత కొన్ని రోజులుగా నేతల మధ్య మాటల తూటాలతో ప్రెస్‌మీట్‌లు జరుగుతున్నాయి. ఉడుములపై శనగ చేసిన విమర్శలకు స్పందించిన శ్రీనివాస రెడ్డి శనివారం ప్రెస్ మీట్‌లో టీడీపీ నాయకులు చేసిన విమర్శలకు ఘాటైన విమర్శలు చేసారు. ఈ సందర్భంగా శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ నేను భూములు ఆక్రమించాను అంటూ నా మీద తప్పుడు వార్తలు రాపించారు, నేను ఆధారాలతో సహా చూపించ అంతే కాదు నేను ఆక్రమించి ఉంటే నిరూపించండి తిరిగి ఇస్తాను అన్ని గత ప్రెస్ మీట్ లో చెప్పాను మీకు చెప్పే దమ్ము ధైర్యం ఉన్నాదా అని అన్నారు.నీ కొత్తమిషన్ ఊరికి 5 కి.మీ దూరంలో ఉండాలి కాని నువ్వు ఏదో కోర్టులో స్టే తెచ్చుకొని పర్మిషన్ లేకుండా అక్రమంగా సరుకు తెచ్చుకొన్ని అమ్ముకుంటూ ఏదో కోట్ల రూపాయాల ప్రభుత్వానికి టాక్స్ కడుతున్నవని చెప్తుతున్నావు అని అన్నారు. వార్డ్ మెంబర్‌గా కూడా గెలవుని వ్యక్తికి మార్కెట్ యార్డ్, రాష్ట్ర కార్యదర్శి పదవులు ఇస్తారా అన్ని అన్నావు కదా నేను 11 సవంత్సరాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోసం కష్ట పడ్డా నా కష్టాన్ని అధిష్టానం గుర్తించి నాకు ఆ పదవులను ఇచ్చింది. నువ్వు పెద్ద నాయకుడివని చెప్పుకుంటున్నావు కదా ఎప్పుడైన నీ సొంత గ్రామంలో సర్పంచ్ గా గెలిచావా పోని నీ పార్టీని అయ్యిన గెలిపించావా. 2014లో 2019లో మండలమలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తల బలంతో సర్పంచ్ లను గెలిచాం, జెడ్పిటిసిని గెలిచాము, ఎంపీపీ కూడా మేమే గెలిచాము. ఇది నా రికార్డ్ ఇలాంటి రికార్డ్ నీకు ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. ఇంకా మతిస్థిమితం కోల్పోయి నావల్ల ఎవరో మనిషి చనిపోయాడు అంటూ మాట్లడావు నీ వళ్ళ ఎన్ని తాళి బొట్లు తెగిపాయయో ఎంత మంది అమాయకులు బలైపొయరో ఈ నియోజకవర్గం మొత్తం తెలుసు అని అన్నారు. వ్యక్తిగతంగా మాట్లాడడం నువ్వు ఆపకపోతే నా గురించి నీకు తెలుసు నీచిట్టా మొత్తం తియ్యడం నేను మొదలు పెడతా.

**వ్యక్తిగతం వద్దు రాజకీయం మాట్లాడుదాం**

వ్యక్తిగతం వద్దు రాజకీయంగా మాట్లాడు నేను చేసే విమర్శలకి నీ దగ్గర సమాధానం ఉంటే చెప్పు నేను కూడా తెలుసుకుంట, తెలియకపోతే ఎవరినైన అడిగి తెలుసుకో. మా ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ నియోజకవర్గంలో పేద ప్రజలకి అందవలసిన రేషన్ బియ్యాన్ని కూటమి నాయకులు పక్కదారి పట్టిస్తున్నారు అంటూ నిజం మాట్లాడితే, మేము నీతిమంతులము మేము చేయడం లేదని బుజాలు తడుముకున్న కూటమి నాయకులు వరసగా రెండు రోజుల నుంచి అక్రమ బియ్యం తరలిస్తున్న లారీలు నియోజకవర్గంలో పట్టుకుంటే నోరు మేదపకపోవడానికి గల కారణం ఏమిటి అని ప్రశ్నించారు. మీ కూటమి నాయకులు లే గ్రామాలలోకి వెళ్లి ప్రజలని భయబ్రాంతులకి గురిచేసి గొనె సంచులు తగిలించుకొని మాకియ్యండి బియ్యం మాకియ్యండి అంటూ తిరగడం లేదా అని అన్నారు.మీరు బియ్యం మాకు ఇవ్వకుంటే వచ్చే నెలలో మీ రేషన్ డీలర్ షిప్ ఉండదు అన్ని బెదిరించడం లేదా అని అన్నారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసిన ఉద్యోగులు ఎవరు కూడా ఈ నియోజకవర్గంలో ఉండకూడదు అంటూ సొంత మా అన్న కొడుకునే కక్ష సాధింపు చర్యలు భాగంగా ఇక్కడ లేకుండా ఎక్కడో దూరంగా దొనకొండ మండలంలో వేశారు మీరు. అదే మా ప్రభుత్వంలో నీ అన్న కొడుకు నా సొంత పంచాయతీలో 5 సవంత్సరాలు జేయల్‌యంగా ఉద్యోగం చేసుకున్నాడు. ఎప్పుడు కూడా నేను నువ్వు తెలుగుదేశం పార్టీ వాడివి నువ్వు ఈ నియోజకవర్గంలో ఉండటానికే లేదు అని పక్కకి పంపాలా అది మాపార్టీ మాకు నేర్పిన సంస్కారం. ఇంకా నువ్వు మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ గురించి చాలా మాట్లాడావు డిగ్రీ కాలేజ్ గురించి మాట్లాడావు త్రిపురాంతకం, పుల్లలచెరువు రోడ్డు గురించి మాట్లాడావు 2009 నుంచి 2014 వరకు కూడా డిగ్రీ కాలేజ్ పనులు జరుగుతూనే ఉన్నాయి. 2014 నుంచి 2019 వరకు నువ్వేమి చేశావ్, నువ్వు రాజకీయ నాయకుడివే కదా నువ్వు పూర్తి చేయచ్చు కదా అని అన్నారు. ఆదిమూలపు సురేష్ ని విమర్శిస్తున్నావు నీది సురేష్ ని విమర్శించే స్థాయా నీది అని అన్నారు. స్థాయిలు మర్చిపోయవా, అవసరాల కోసం సాయంత్రం పూట రహస్యంగా కలుసుకున్న రోజులు మర్చిపోయావా. ఆదిమూలపు సురేష్ ఈ నియోజకవర్గాన్ని అభివృధి చేయలేదని అంటున్నావు కదా. సురేష్ హయంలోనే దోర్నాలలో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం యర్రగొండపాలెంలో 100 పడకల హాస్పటల్ నిర్మాణం, యర్రగొండపాలెం బస్సు స్టాండ్ నిర్మాణం, ఎన్నో ఏళ్లుగా ముటుకుల నుంచి గుట్లపల్లి వరకు లేని రోడ్డు, మానేపల్లి రోడ్డు పూర్తి చేసింది ఆదిమూలపు సురేష్‌నే. మీకు చేతనైతే మంచి పనులు చేయండి, అభివృధి పనులు చేయండి, ఈ సారైనా గెలవడానికి ప్రయత్నం చేయండి అంటూ ఘాటు విమర్శలు చేశాడు.



## శ్రీగిరిలో భక్తి శ్రద్ధలతో సుదర్శన హోమం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఆదివారం ప్రముఖ వేద ఆగమ పండితులు పరాంకుశం సీతారామాచార్యులు బృందం ఆధ్వర్యంలో లోక కల్యాణాన్ని విశ్వ శ్రేయస్సును ఆకాంక్షిస్తూ సుదర్శన హెూమాన్ని భక్తి శ్రద్ధలతో వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం నిర్వహించారు. పెద్ద సంఖ్య లో భక్తులు పాల్గొన్నారు. శ్రీగిరి దేవస్థానం అర్చకులు వేద పండితులు శ్రీవారికి సువర్ణ అష్ట దళ పద్మ పాదార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీగిరి శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయ నిర్మాత..వ్యవస్థాపక ధర్మకర్త దివంగత ఆలూరు వెంకట రమణారావు 71వ జయంతి సందర్భంగా శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణా రావు, శ్రీగిరి దేవస్థానం ఉత్తర అమెరికా ప్రతినిధి డాక్టర్ ఆలూరు శ్రీనివాసచరణ్‌రాజీవ్, ఆలూరు జై శంకర్, ఆలయ ధర్మకర్తలు ఆలూరు వేంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారి, శ్రీగిరి దేవస్థానం సిబ్బంది, అర్చకులు వేద పండితులు, పలు రంగాల ప్రముఖులు రమణారావు చిత్ర పటానికి పూల మాలలు ఘనంగా నివాళులర్పించారు. విద్యా వైద్య ఆధ్యాత్మిక సామాజిక సేవా రంగాలకు ఆలూరు వెంకట రమణా రావు చేసిన సేవలను పలువురు శ్లాఘించారు. ఆనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలతో పాటు అన్న ప్రసాదాన్ని అందచేశారు.

## టిడిపి శాశ్వత సభ్యత్వం తీసుకున్న ఈగల పాడు గ్రామ సర్పంచ్ చిన్నపరెడ్డిని అభినందించిన సీఎం



పొదిలి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకున్న ఈగల పాడు సర్పంచ్ చిన్నపరెడ్డి ఎర్రారెడ్డి ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా అభినందించారు. రానున్న ఎన్నికల్లో తిరిగి సర్పంచ్‌గా విజయం సాధించాలని సీఎం కోరినట్లు చెప్పారు.



## నాగ మల్లికా కుటుంబాన్ని పరామర్శించిన గొట్టిపాటి లక్ష్మి

ముండ్లమూరు మేజర్‌న్యూస్: మండలంలోని ఉమామహేశ్వరపురం గ్రామానికి చెందిన నాగ మల్లికా కుటుంబాని దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ టిడిపి యువనాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పరామర్శించారు. ముండ్లమూరు మండలంలో పర్యటిస్తున్న సందర్భంలో ఉమామహేశ్వరపురంలో క్యాన్సర్ బాధతో చనిపోయిన రావులపల్లి నాగమల్లిక కుటుంబాన్ని పరామర్శింశించి కుటుంబ సభ్యులకూ మనోధైర్యాన్ని కల్పించి తెలుగుదేశంపార్టీ మీకు ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. టిడిపి కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## నల్లగండ్లలో టిడిపి సభ్యత్వ నమోదు



హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని నల్లగండ్ల గ్రామంలోని ఎస్సీ కాలనీలోలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మారంరెడ్డి వెంకటేశ్వర్లు రెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, సుమిత్ర తిరుపతి రెడ్డి, బాలసాని కోటయ్య, వేశపోగు రాజేష్, యేండ్లూరి అశోక్, వేశపోగు నెహెమియా, వేశపోగు ఆదాం, యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## 43వ రాష్ట్ర ఖో ఖో ఛాంపియన్ షిప్ విజేత ఉమ్మడి ప్రకాశం జట్టు





పంగులూరు, మేజర్‌న్యూస్: ఈనెల 25 నుండి 27 వరకు చిత్తూరు జిల్లా కాణిపాకంలో జరిగిన 43వ రాష్ట్ర ఖోఖో ఛాంపియన్ షిప్ విజేతగా ఉమ్మడి ప్రకాశం జిల్లా జట్టు సాధించినట్లు రాష్ట్ర ఖోఖో కార్యదర్శి మేకల సీతా రామిరెడ్డి తెలిపారు. రాష్ట్ర ఖోఖో పోటీలలో ఉమ్మడి ప్రకాశం బాలురు జట్టు అత్యధిక ప్రతిభ కనబరిచి సత్తాచాటి చాంపియన్షిప్‌ను కైవసం చేసుకున్నారు. ప్రకాశం బాలికల జట్టు ప్రతిభ కనపరచి తృతీయ స్థానం సాధించారు. టోర్నీల్లో విజయం సాధించిన ఉమ్మడి ప్రకాశం జట్టును చిత్తూరు ఎంపీ జి ప్రసాద్, పూతలపట్టు ఎమ్మెల్యే కే మురళీమోహన్, శాప్ చైర్మన్ ఏ రవి నాయుడు ప్రత్యేకంగా అభినందించారు. వారి చేతుల మీద´గా టోర్నీ షీల్డ్ ను కప్పును విజేతలకు అందజేశారు. రాష్ట్ర ఖో ఖో కార్యదర్శి మేకల సీతారామిరెడ్డి, రిఫరీస్ బోర్డు మెంబర్ ఎం.వి.ఎస్ ఎస్ ప్రసాద్, ప్రకా శం జిల్లా ఖోఖో అధ్యక్షులు కాశీ విశ్వనాథరెడ్డి క్రీడాకారులను అభినందించారు.

## వివాహ వేడుకలో కృష్ణ కిషోర్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బ్రాహ్మణపల్లె గ్రామంలో చెన్నూరి అంకిరెడ్డి కుమారుడు అంకిరెడ్డి, వెంకట మల్లీశ్వరిలకు జరిగిన వివాహ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కర్నాటి రామసుబ్బారెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం



కంభం, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని సీఐ మల్లికార్జున ఆధ్వర్యంలో కంభం, బేస్తవారిపేట, అర్ధవీడు మండలాల మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరాన్ని మార్కాపురం డివిజన్ డిఎస్పి నాగరాజు ప్రారంభించారు. రక్తదా న శిబిరంలో పలువురు యువకులు, మీడియా ప్రతినిధులు పోలీసు సిబ్బంది స్వచ్ఛందంగా రక్తదానాన్ని చేశారు. రక్తదానం చేసిన దాతలను డిఎస్పి నాగరాజు అభినందించారు. కష్టకాలంలో రక్తం అవసరమైన వారికి మీరు ఇచ్చిన రక్తం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. రక్తదానం చేసిన దాతలకు పండ్లను, జ్యూస్ డిఎస్పి అందించారు. విధి నిర్వహణలో ప్రాణాలకు అర్పించిన వారికి గుర్తుగా ఈ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని జరుపుకుంటామని డిఎస్పి అన్నారు. ఈ కార్యక్రమంలో సర్కి ల్ సీఐ మూడు మండలాల ఎస్సైలు పోలీస్ సిబ్బంది, జర్నలిస్టులు సుభాని, ఖాదర్ బాషా, సుభాని, అనిల్, హకీమ్ తదితరులు మీడియా మిత్రులు పాల్గొని రక్తం ఇచ్చారు.

## లంకా ఆత్మీయ సమావేశంలో బీజేపీ నేతలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: 20 సూత్రాల కమిటీ అమలు చైర్మన్ లంకా దినకర్ ఆత్మీయ సమ్మేళనంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు పివి శివా రెడ్డి, జిల్లా ఇన్చార్జి పి.రవి శంకర్‌తో ఒంగోలులో ఏ వన్ ఫంక్షన్‌లో కలసిన జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షుడు అపిసెట్టి ఉదయ్ శంకర్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ, సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్ పాల్గొని అసెంబ్లీలో జరుగుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించి చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో గిద్దలూరు అసెంబ్లీ జిల్లాలో అత్యధిక సభ్యత్వాలు నమోదుకు పనిచేయాలని జిల్లా అధ్యక్షులు నాయకులు అందరూ పని చేయాలని కోరడం జరిగింది.

## టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లాను కలిసిన పాములపాటి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును నారాయణస్వామి దేవస్థానం ట్రస్టుబోర్డు మాజీ చైర్మన్ పాములపాటి మాధవప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఆదివారం మంగళగిరిలోని తెలుగుదేశం కేంద్ర కార్యాలయంలో పల్లా శ్రీనివాసరావును కలిసిన మాధవప్రసాద్ నారాయణస్వామి చిత్రపటం, ప్రసాదం అందజేసి పవిత్ర కార్తీకమాసంలో మండలంలోని నారాయణస్వామి దేవస్థానం అదేవిధంగా భైరవకోన సందర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## నూతన డిఇఓ కిరణ్‌కుమార్‌ని కలిసిన గోన రంజిత్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఒంగోలు జిల్లా నూతన విద్యాశాఖ అధికారి ఏ.కిరణ్ కుమార్‌ని ఒంగోలులోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో శనివారం గిద్దలూరు సెయింట్ పాల్స్ విద్యాసంస్థల డైరెక్టర్ గోన రంజిత్ మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మౌంట్ ఫోర్ట్ పాఠశాల సేవలు అభినందనీయం

రేపల్లే, మేజర్‌న్యూస్: విద్యతోపాటు విద్యార్థులకు సమాజంలోని ప్రజలకు సేవ చేసే విధంగా విద్యార్థులను ప్రోత్సహించడం అభినందినీమని పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ.మల్లిఖార్జున రావు అన్నారు ఆదివారం పట్టణంలోని లోని మౌంట్ ఫోర్ట్ పాఠశాల 25 సంవత్సరాల రజతోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థుల తల్లిదండ్రులకు, పూర్వ విద్యర్థులకు 4కె రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా రేపల్లె పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ విచ్చేసి, రిబ్బన్ కత్తిరించి, సిల్వర్ రన్ ను ప్రారంభించారు. ఈ సంధ్భంగా సి.ఐ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా మౌంట్ ఫోర్ట్ పాఠశాల విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తూ ఎంతోమందినీ ప్రయోజకులను చేసినందుకు పాఠశాల యాజాన్యం వారిని అభినందించారు. అదేవిధంగా విద్యార్థులు, తల్లిదండ్రులు పట్టుదల ఉత్సాహం, స్పోర్ట్స్ స్పిరిట్ స్ఫూర్తితో, పట్టుదలతో ఉన్నత శిఖరాలను చేరుకోవా లని సందేశమిచారు. పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న





విద్యార్థులు విద్యతోపాటు సామాజిక కార్యక్రమాలలో ముందుంటారని క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడ మే తమ పాఠశాల ధ్యేయమన్నారు. పాఠశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఉన్నత శిఖరాలలో ఉన్నారని ఆయన తెలిపారు. ఈ 4 కె రన్ లో గెలుపొందిన వారికి పిరాట్లంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపధ్యాయులు ప్రభాకర్ చేతులు మీదగా ఆకర్షణీయమైన బహు మతులు అందచేశారు. కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ బ్రదర్ ప్రదీప్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# అధికారులు వెంటనే స్పందించి బావిని పూడ్చి వేయాలి

చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల రూరల్ దేవాంగ పురి, 12వ వార్డు శివాలయం ఎదురుగా ఉన్న వీధి పరిసరాలలో నిరుప యోగం ఉన్న బావి ఉండినది. గత కొన్ని సంవత్సరాలనుండి ప్రజలకు అనేక ఇబ్బందులుకలుగుతున్నాయి చిన్నపిల్లలకు ప్రాణ హాని అనేకసార్లు జరిగినవి. మూగ జీవాలు కూడా పడి చనిపోయిన రోజులు అనేకం ఉన్నాయి నిరుపయోగంగా బావి ఉన్నప్పటికీ సమాజంలో కొందరు అవకాశవాద వ్యక్తుల వల్ల సాధారణ ప్రజలు కూడా చాలా ఇబ్బందిగా ఉన్నది. పలుమార్లు దేవాంగపురి పంచాయితీ అధికారులు దృష్టికి తీసుకువెళ్లిన తాగిన న్యాయం జరగలేదు. అది కాక నిబంధనలలు విరుద్ధంగా ప్రజా ఉపయోగమైన గల్లీలని ఆక్రమించడము జరుగుతుం ది. ప్రజా ఉపయోగము దృశ్య తగిన విచారణ చేసి, వెంటనే సదర బావిని తొలగించవలసిందిగా కోరారు. పై విషయాన్ని ఆంధ్ర ప్రభుత్వ ప్రజా పరిష్కార వేదిక నారా చంద్రబాబు నాయు



డు దృష్టికి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ మంత్రి నారా లోకేష్‌కి, మండల అభివృద్ధికి, ప్రస్తుత దేవంగపురి పంచాయతీ సెక్రెటరీకి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బీజేపీ ఓబీసీ సభ్యులు డాక్టర్ నాసిక శివాజీ, సభ్యులు నాసిక అరుంధతి, పింజల శైలజ, సబ్జా చారుమతి, గుత్తి తులసమ్మ తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌పై సెమినార్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని సాయి వోకేషనల్ కాలేజ్ నందు బి.సి ఎంప్లాయిస్ ఫెడరేషన్ మరియు బీసీ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో ఈ.డబ్ల్యు.ఎస్ రిజర్వేషన్స్‌పై సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ సెమినార్ కుముఖ్య వక్తగా డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సమావేశంలో బీసీలకు ఉద్యోగాలల్లో, విద్యాపరమైన సీట్లు సాధించుటలో ఈడబ్ల్యూఎస్ కలిగించే నష్టాన్ని డాక్టర్ ఆలా వివరించడం జరిగినది. గిద్దలూరు పట్టణంలో బిందేశ్వర ప్రసాద్ మండల్ గారి విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు తీర్మానించడం జరిగినది. బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నూత న కమిటీ ఏర్పాటుకు తీర్మానించడం జరిగినది. ఈ కార్యక్ర మంలో డాక్టర్ మొర్రి పిచ్చయ్య,



ఏ.నాగరాజు, బి.వెంకటే శ్వర్లు, ఎం.ప్రసాద్ గౌడ్, రంగవర ప్రసాద్, మార్కాపురం నుం డి సుప్రీంకోర్టు లాయరు ఎస్ఎస్ఎన్ రాజు యాదవ్, బీసీ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మాదాసు రంగనాయకులు, నల్లబోతుల శ్రీనివాసరావు, దేవేండ్ల బాలయ్య తదితరులు పాల్గొన్నారు. ప్రమోషన్లలో బీసీ ఉద్యోగులకు రిజర్వేషన్స్ ఇవ్వాలని, క్రిమిలేయర్ విధానాన్ని ఎత్తివేయాలని తీర్మానించడం జరిగినది.

# వర్గీకరణ పేరుతో మాలలకు అన్యాయం చేస్తే ఊరుకోం

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో మాలలను రాజకీయంగా దూరం చేసే అందుకే వర్గీకరణవాదులు చిచ్చు పెడుతున్నారని అటువంటి ఎత్తులను చూస్తూ ఊరుకోమని అంబేద్కర్ ధర్మ పోరాట సమితి రాష్ట్ర నాయకులు చదలవాడ బాల గురవయ్య మాలలు ఐక్యవేదిక నాయకులు శాంతరాజు, మాలల వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కనిగిరి నియోజకవర్గ అధ్యక్షులు కొటికల బాలబాదుర్ల, కార్యదర్శి కోటపాటి రమణ అన్నారు. సర్పంచ్ కలుకూరి దేవ కరుణమ్మ, ఎంపీటీసీ రుద్రపాటి శోభ అధ్యక్షతన వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాలలు ఈ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్నారని వర్గీకరణ పేరుతో వారికి అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని అన్నారు ఈ రాష్ట్రంలో దేశంలో మాలలు త్యాగానికి ప్రతిరూపమని అన్యాయం జరుగుతున్న ప్రతి ఒక్కరికి



అండగా నిలిచారని ప్రభుత్వాలు కుట్రపూరితంగా వర్గీకరణ పెట్టి రాజకీయ లబ్ది పొందేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. సుప్రీంకోర్టు సూచించిన నిబంధనల పాటించకుండా రాష్ట్ర ప్రభుత్వాలు ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పుస్తెల బెంజిమెన్, దారా వెంకట నారాయణ కలుకూరి చిన్న, రుద్రపాటి రాజు సుందర రావు, ఉస్తేల పెద్దన్న, కలుకూరి బాల చెన్నయ్య, ఉస్తేల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# లంకా దినకర్ అభినందన సభలో మండల బీజేపీ నాయకులు

సి.యస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఇరవై సూత్రాల అమలు కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించి మొదటిసారి ఒంగోలు వచ్చిన చైర్మన్ లంకా దినకర్ అభినందన సభలో నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కొండిశెట్టి వెంకట రమణయ్యతో మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకటసత్యం పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లంకా దినకర్‌ను సన్మానించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. లంకా దిన కర్‌ను కలిసిన వారిలో కెవి రమణయ్య, ఇండ్ల వెం కటస త్యం, పలువురు నియోజకవర్గ, మండల నాయకులు పాల్గొన్నారు.




## గుంటిగంగలో భక్తుల కోలాహలం



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం పంచాయతీ పరిధిలోని ప్రముఖ పుణ్య క్షేత్రం గుంటి గంగ సన్నిధిలో గంగా భవానీ అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారి మెట్టల బాలరాజు, పి.విజయ లక్ష్మి అమ్మవారి మూల విరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ అర్చకులు ఎన్.కామేశ్వర శర్మ, ప్రకాశరావు శర్మ అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యాలు,పొంగళ్లు సమర్పించారు. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరొందిన అమ్మవారిని దర్శించుకోవడానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు పొంగళ్లు పెట్టి, జంతు బలులిచ్చి మొక్కులు చెల్లించారు. ఆలయ ప్రక్కన ఉన్న పుట్ట, నాగ శిలలకు భక్తులు పూజలు చేశారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ ఈఓ పి.కార్తీక్, చైర్మన్ కొసన గురుబ్రహ్మం, ఆర్‌పి ప్రసాద్, సిబ్బంది పర్యవేక్షించారు.

## అయ్యప్పస్వాములకు నిత్య అన్నదానం ప్రారంభం



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని పందిళ్లపల్లి అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అయ్యప్ప భక్తులకు మాలధారులకు ఈ నిత్య అన్నదాన కార్యక్రమం డిసెంబర్ 2 వరకు నిర్వహించబడును. ఈ సందర్భంగా శ్రీ మణికంఠ సేవా సమితి వారు మాట్లాడుతూ చుట్టుపక్కల ప్రాంతాల్లోని అయ్యప్ప భక్తులు మాలధారులు మధ్యాహ్నం సద్ది కార్యక్రమాన్ని వినియోగిం చుకోవాలన్నారు. అలానే నిత్య అన్నదాన కార్యక్రమానికి భక్తులు వారి సహాయ సహకారాలు అందించాలని ప్రార్ధించారు.

## వెలుగొండ ప్రాజెక్టు రెండవ టన్నల్‌ను సందర్శన



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని కొత్తూరు గ్రామం వద్ద శ్రీపూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు రెండవ టన్నల్‌ను ఉదయగిరి వెలుగొండ సాధన సమితి నాయకులు, డాక్టర్ ప్రసాదు, నారాయణ, వెంగళరావు, వెంకటయ్య, గుండారెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, పూర్ణకంటి తిరుమలయ్యలు ఆదివారం సందర్శించారు. డాక్టర్ ప్రసాద్, వెలుగొండ ప్రాజెక్టు అధికారులతో మాట్లాడి రెండవ టన్నులను గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తదితరులు ఉన్నారు.

# శాస్త్ర విజ్ఞానమే సమాజ అభివృద్ధికి పునాది



## జెవివి జిల్లా గౌరవాధ్యక్షులు డా"బి.జవహర్, విజయవంతమైన జిల్లాస్థాయి చెకుముకి

చీమకుర్తి, మేజర్‌న్యూస్: శాస్త్రీయ విజ్ఞానమే సమాజ పురోభివృద్ధికి మూల కారణమని జనవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ బి జవహర్ అన్నారు. ఆదివారం చీమకుర్తిలోని చీమకుర్తి పబ్లిక్ స్కూల్లో జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు మండ్లా శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాల ప్రారంభ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ నమ్మకాలు, విశ్వాసాలు వ్యక్తిగతమైనవనీ, వాటిని సమాజంలోకి వ్యాప్తి చేయరాదని అన్నారు. విద్యార్థులు, యువత శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలని అన్నారు. జె.వి.వి జిల్లా గౌరవ సలహాదారులు కె.సుబ్రహమణ్యం మాట్లాడుతూ జ్ఞానవంతమైన సమాజమే అభివృద్ధి చెందుతుందని అన్నారు. జె.వి.వి రాష్ట్ర కమిటీ సభ్యులు యు.భాస్కర్ మాట్లాడుతూ సైన్స్ అంశాలపై విద్యార్థుల్లో సృజనాత్మకతను, ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించడానికి ఈ పరీక్షలు ఉపయోగపడతాయన్నారు. జిల్లా సైన్స్ అధికారి టి.రమేష్ మాట్లాడుతూ జనవిజ్ఞానవేదిక నిర్వహించే చెకుముకి పరీక్షల్లో పాల్గొన్న విద్యార్థులు సమాజంలో ప్రస్తుతం శాస్త్రవేత్తలు, ఉపాధ్యాయులు, డాక్టర్లుగా ఉన్నతస్థానాల్లో స్థిరపడ్డారన్నారు. జిల్లా నాయకులు ఖాజా హుస్సేన్, డాక్టర్ బి.శరత్‌లు మాట్లాడుతూ వాతావరణ మార్పు ప్రపంచ సమస్యగా మారిందని, నాణ్యమైన విద్య, వైద్యం అందరికీ అందుబాటులోకి రావాలని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ జయ ప్రకాష్ మాట్లాడుతూ 34సంవత్సరాల్లో విద్యార్థులలో సామాజిక స్పృహను ప్రశ్నించే తత్వాన్ని పెంపొందింపజేసేందుకు జెవివి పాఠశాలస్థాయి, మండల స్థాయి, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి నాలుగుస్థాయిలలో చెకుముకి సైన్స్ పరీ క్షలు నిర్వహిస్తోందనీ, ఈ సంవత్సరం రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబ రాలు నవంబర్ 9,10తేదీలలో విశాఖపట్నంలో నిర్వహించబడతాయని అన్నారు.

**చెకుముకి పరీక్షలలో తొలి మూడు స్థానాలు సాధించిన పాఠశాలలివే..**

జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ సంబరాల ముగింపు సమావేశం చీమకుర్తి మండల నాయకులు నల్లూరి వెంకటేశ్వరరావు, చలువాది రమేష్‌ల అధ్యక్షతన నిర్వహించబడ్డాయి. ఈ ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా రెసిడెన్షియల్ స్కూల్స్ కోఆర్డినేటర్ డి.జయ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి విషయాన్ని శ్రద్ధగా పరిశీలించి, అర్థం చేసుకొని సమాధానం వెతుక్కోవాల్సి ఉంటుందని అన్నారు. నిరంతర అధ్యయనం విద్యార్థులు కలిగి ఉండాలని ఆమె అన్నారు.ఈ చెకుముకి సైన్స్ పరీక్షల నిర్వహకులు యు.భాస్కర్ పరీక్షల ఫలితాలను ప్రకటించారు.

జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ప్రభుత్వ,ప్రైవేటు ఉన్నత పాఠశాలల నుండి 60బృందాల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో జడ్.పి.హెచ్.ఎస్ చందలూరు (దర్శి మండలం)- ప్రథమ, జడ్.పి.హెచ్.ఎస్ పి.సి.పల్లి (పి.సి పల్లి మండలం) -ద్వితీయబీ జడ్.పి. బాలికోన్నత పాఠశాల (గిద్దలూరు) -తృతీయ స్థానాలు సాధించినవి. ప్రైవేటు యాజమాన్యాల పాఠశాలల విభాగంలో చీమకుర్తి పబ్లిక్ స్కూల్ (చీమకుర్తి) -ప్రథమ, కె.వి.ఎన్.ఎల్ హై స్కూల్ (వెలిగండ్ల మండలం) -ద్వితీయ, ఆక్స్ఫర్డ్ హై స్కూల్, ఉప్పుగుండూరు (ఎన్. జి. పాడు మండలం) -తృతీయ స్థానాల్లో నిలిచాయి. ఈసైన్స్ సంబరాల నిర్వహణకు ఆర్థికంగా హార్దికంగా సహకారం అందించిన దాతలు మాట్లాడుతూ శాస్త్రీయవిజ్ఞానం వ్యాప్తికి, మూఢనమ్మకాల నిర్మూలనకు జనవిజ్ఞాన వేదిక చేస్తున్న కృషిని అభినందించారు. తొలి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థుల బృందాలకు సర్టిఫికెట్లు, మెడల్స్, బహుమతులు అందజేసి విద్యార్థులను అభినందించారు.

ఈ చెకుముకి సైన్స్ సంబరాలకు చీమకుర్తి పబ్లిక్ స్కూల్ నిర్వాహ కులు కరిచేటి హనుమంతరావు, లయన్స్ డిస్టిక్ అడ్వైజర్ చలువాది బద్రి నారాయణ, నూనె వెంకట సుబ్రహ్మణ్యం, పూనాటి వెంకట్రావు, నూనె సుందరం, యస్.అంజిరెడ్డి, గెలాక్సీ క్లబ్ ప్రెసిడెంట్ కొండవీటి ఏడు కొండలు, కార్యదర్శి బి ఆంజనేయులు ట్రెజరర్ ఆలపాటి నరసింహారావు, ముత్యాల ప్రసాదు, మారపాకుల రాజా, శిద్దా హనుమంతరావు, మన శశి పాఠశాల, శ్రీచైతన్యపాఠశాల వారు విద్యార్థులకు బహుమతులు సమ కూర్చారు. జె.వి.వి జిల్లా కోశాధికారి బి.తిరుపతయ్య, జె.వి.నాయకులు బి ఆంజనేయులు బొడ్డు బ్రహ్మయ్య, పర్వతం వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, షేక్ శిలార్, జి ఏడుకొండలు, యు.వెంకట్రావు, కే.నారాయణ, విశ్వరూప చారి, యస్.వి.రంగారెడ్డి, యన్.టి.వెంకటేష్, జి.శ్రీనివాసరెడ్డి, బి.దేవప్రసాద్, షేక్ బషీర్ నసబేగం, ఆర్.యం.ఝాన్సీపాల్, మెజీషియన్ బి.వి.రామన్ పాల్గొన్నారు.



## పేదలకు న్యాయం చేయటమే నా ఆశయం

### యువ న్యాయవాది కోనంగి రవికుమార్

చీమకుర్తి, మేజర్‌న్యూస్: నాకు చిన్నప్పటినుండి న్యాయవాది వృత్తిపై కోరిక ఉండేదని ఈ వృత్తి లో పలాపేక్ష లేకుండా పేదలకు న్యాయం చేయాలనీ ఈ వృత్తిలోకి వచ్చానని ఆర్థికంగాన్యాయ సలహా సేవలను పొందలేని పేదలకు అండగా ఉండి వారికి న్యాయం జరిగేలా, ఆర్థికంగా పలాపేక్ష లేకుండా న్యాయవాది వృత్తిలోకి వచ్చానని కోనంగి రవికుమార్ తెలిపారు. చీమకుర్తి పట్టణముకు చెందిన కోనంగి రవికుమార్ ఇందిరా ప్రియదర్శిని నాయ కళాశాలలో జరిగిన గ్రాడ్యుయేషన్ డే ప్రోగ్రాంలో ప్రోగ్రాంలో హైకోర్టు మాజీ న్యాయమూర్తి డాక్టర్. కేజీ శంకర్ చేతుల మీదుగా డిగ్రీ పట్టా అందు కున్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరా ప్రియదర్శిని న్యాయ కళాశాల ప్రిన్సి పాల్ నటరాజ్ కుమార్, ప్రెసిడెంట్, లెక్చరర్లు పాల్గొన్నారు.

## మిట్టమీదిపల్లె మోడల్ స్కూల్ విద్యార్థులు క్షేత్రస్థాయి పర్యటన




మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని మిట్టమీద పల్లె గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్ నందు వృత్తి విద్య కోర్సులు చదివే విద్యార్థులను క్షేత్రస్థాయి పర్యటన సందర్భంగా మార్కాపురంలోని ఏ వన్ గ్లోబల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్శనలో భాగంగా 200 మంది విద్యార్థిని, విద్యార్థులు పాఠశాల ప్రధానాచార్యులు వేణుగోపాల్, ఉపాధ్యాయులు షేక్ గౌస్ మొహెుద్దీన్, బి.మోహన, వృత్తి విద్యా ఉపాధ్యాయులైనటువంటి ఉస్మాన్ బాషా, సందర్శించి కళాశాలలోని అన్ని ప్రయోగశాలల్ని వాటి విశిష్టత గురించి అక్కడ ఉన్నటువంటి ఉపాధ్యాయులచే సవివరంగా నేర్చుకోవడం జరిగింది. ఏ వన్ గ్లోబల్ వారికి ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇలా సందర్శించడం ద్వారా విద్యార్థులలో ఒక ప్రత్యేకమైనటువంటి ఆలోచనలు పెంపొందించడం టెక్నాలజీని ఎలా వినియోగించుకొని భవిష్యత్తులో ప్రయోజకులు కావటానికి దోహదపడుతుందన్నారు.

## శ్రీనారాయణస్వామి దేవస్థానంలో పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీమిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఉదయం స్వామివారికి అర్చకుల అధ్వర్యంలో పంచామృత అభిషేకం నిర్వహించి అనంతరం స్వామివారిని ఇతర దేవతామూర్తులను పట్టు వస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి అర్చకులు పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం గోశాలలో గోపూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం దేవస్థానం వారి అధ్వర్యంలో మహానైవేద్యం సమర్పించి పూజలుచేసి కర్పూర హారతులు ఇచ్చారు. అనంతరం దాతల సహకారంతో దేవస్థానం వారి అధ్వర్యంలో భక్తులకు భోజన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజల్లో దేవస్థానం కార్యనిర్వాహ ణాధికారి గిరి రాజు నరసింహబాబు, ట్రస్టుబోర్డు మాజీ మెంబర్లు పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, జిలకర నారాయణమూర్తి, స్థానికులు డి.పిచ్చి రెడ్డి, కె.వెంకటరావు, బి.రాజేంద్ర, సుబ్బయ్య, రాయిని వెంకటేశ్వర్లు, భక్తులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## లంకా దినకర్ ఆత్మీయ సమ్మేళనంలో బీజేపీ నాయకులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ భాద్యతలు స్వీకరించిన లంకా దినకర్ అభినందన కార్యక్రమము ఒంగోలు పట్టణంలోని ఏ వన్ కన్వెన్షన్ కార్యక్రమంలో పాల్గొని వారిని శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా మైనార్టీ మోర్చ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ, సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్ పాల్గొనడం జరిగింది.



## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో యుటిఎఫ్ దే కీలకం

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో యుటిఎఫ్ కీలక పాత్ర పోషించిందని జిల్లా ప్రధాన కార్యదర్శి ఓ వీరారెడ్డి అన్నారు. ఆదివారం పొదిలి వివేకానంద డిగ్రీ కాలేజ్ ఆవరణలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కొనకనమిట్ల మండల శాఖ ఆధ్వర్యంలో స్వర్ణోత్సవ మహాసభల సందర్భంగా మహాసభ జరిగింది. సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1974 ఆగస్టు 10వ తేదీ నుంచి ఇప్పటికి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ మహాసభ నిర్వహించటం జరిగిందన్నారు. అప్రెంటిస్ విధానం రద్దు ఏర్పాట్లు చేయుటలో కీలకపాత్ర పోషించదని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా సహాధ్యక్షులు ఎస్కె అబ్దుల్ హై గారు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు ఏ బాదుల్ల, మదర్‌వలి, మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కొనకలమిట్ల మండల విద్యాశాఖ అధికారులు ఎస్కె డాంగే షరీప్, బరిగే నరసింహారావు, యూటి ఎఫ్ జిల్లా కార్యదర్శి పి.బాల వెంకటేశ్వర్లు, పోలు శ్రీనివాస్‌రెడ్డి, బి బుజ్జిబాబు, మండల యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి నాసర మహమ్మద్, కామేశ్వరరావు,బి కృపరావు, కోశాధికారి హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు :సిఐ



పొదిలి, మేజర్ న్యూస్: మద్యం సేవించి వాహన నడిపితే చర్యలు తప్పవని పొదిలి సిఐ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. ఆదివారం విశ్వనాథపురం సాయిపెట్రోల్ బంక్ వద్ద వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు సరైన పత్రాలు ఉంటేనే ప్రయాణించాలని,హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని కోరారు.మద్యం సేవించి వాహనాలు నడిపి ఎవరినైనా ఇబ్బంది గురి చేస్తే జైలుకు పోవలసి వస్తుందన్నారు. ప్రతి ఒక్క వాహనదారులు నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి, అలా కాదని విరుద్ధంగా ప్రవర్తిస్తే కఠినచర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు. వాహన తనిఖీలలో భాగంగా సీఐ టి.వెంకటేశ్వర్లుతో పాటు ఎస్సై, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వెలుగొండ ప్రాజెక్టు సందర్శనకు తరలి రావాలి

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు సందర్శించేందుకు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుఈ నెల 29న హాజరుకానున్నారని, సిపిఐ నాయకులు సభ్యులు అధిక సంఖ్యలో తరలి రావాలని మార్కాపురం నియోజకవర్గ సిపిఐ ఇన్చార్జ్ అందే నాసరయ్య కోరారు. ఉదయం 10 గంటలకు మార్కాపురం సిపిఐ కార్యాలయం కార్యాలయానికి చేరుకోవాలని అయన కోరారు. ఈనెల 28న వెలుగొండ ప్రాజెక్టు పరిధిలోని మండలాల సిపిఐ, రైతు సంఘం నాయకులు తహసిల్దార్ కార్యాలయాల్లో వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కోసం అధిక నిధులు కేటాయించాలని కోరుతూ వినతిపత్రాలు ఇవ్వాలని కోరారు.

## నేడు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని నాయుడుపాలెం సమీపంలో గల ఐఓసీ ఎదురు దామచర్ల సత్యా కార్యాలయం నందు నేడు మధ్యాహ్నం 3 గంటలకు కొండేపి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం జరగనున్నది. ఈ సమావేశమునకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి, రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య ముఖ్యఅతిథులుగా పాల్గొననున్నారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నియోజకవర్గ టిడిపి నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు.

# విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దాలి

–పాఠశాల అభివృద్ధికి సహాయ సహకారాలు
–జడ్పి పాఠశాల డైమండ్ జూబ్లీ వార్షికోత్సవ వేడుకలో ఎంపి మాగుంట, ఎమ్మెల్యే కందుల






తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో 1949వ సంవత్సరంలో అప్పటి నేరెళ్ల కుటుంబీకులైన రామయ్య, వెంకట శేషయ్య, వెంకట రామయ్య స్థల ప్రధానంతో గ్రామస్తుల ఆర్థిక సహకారాలతో పునర్జీవనం పోసుకున్న తర్లుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎంతోమంది విద్యార్థిని, విద్యార్థులకు జ్ఞాన వేదికగా నిలిచింది. ఎంతో గొప్ప విలువలు కలిగిన టువంటి ఈ పాఠశాల 75 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా డైమండ్ జూబ్లీ వార్షికోత్సవ కార్యక్రమాలు పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎం.సుధాకర్ ఆధ్వర్యంలో ఎంతో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మహా యజ్ఞంలో సాగినటువంటి 75వ డైమండ్ జూబ్లీ వార్షికోత్సవ వేడుకలకు ఎంతోమంది తరగతి విద్యార్థిని, విద్యార్థుల ఆర్థిక సహాయ సహకారాలతో పాఠశాల తరగతి గదులు, ప్రాంగణంతో పాటు విద్యార్థినీ, విద్యార్థులకు భోజన వసతి సముదాయ రూములు, సైన్స్ విజ్ఞాన వేదిక కేంద్రాలు వంటివి కొత్తగా రూపుదిద్దుకు న్నాయి. 75వ డైమండ్ జూబ్లీ వజ్రోత్సవ వేడుకలు జిల్లాలోనే కాదు రాష్ట్రంలో తర్లుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆదర్శంగా నిలవాలన్న సదుద్దేశంతో ఎంతో కృత నిశ్చయంతో రాత్రి, పగలు అంటూ తేడా లేకుండా ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల శ్రమతో కొత్త విద్యార్థులకు సరికొత్త జ్ఞాన వేదికగా పరిచయం చేశారు. ఈ విశిష్టమైన కార్యక్రమానికి ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివా సరెడ్డి, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ముఖ్య అతి థులుగా హాజరయ్యారు. మొదటిసారిగా వచ్చిన ఇరువురికి పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఎం.సుధాకర్ సాదర స్వాగతం పలికారు. అనంతరం ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి చేతుల మీదుగా 75వ వజ్రోత్సవ స్థూపాన్ని రిబ్బన్ కట్ చేయగా, మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి చేతుల మీదుగా పాఠశాల పైలాన్ స్థూపాన్ని ప్రారంభించారు. పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయ సహకారాలతో ఏర్పాటు చేసినటు వంటి విద్యార్థినీ, విద్యార్థుల భోజనశాల లను అన్ని అభివృద్ధి పనులను వీరి వీరిగా పరిశీలించి విద్యార్థులను అభినందించారు. స్థల దాతలను, ఈ పాఠశాల అభివృద్ధి కొరకు లక్షరూపాయలు పైన ఇచ్చిన దాతలను, పాఠశాల సిబ్బందిని, ఎంపీ, ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. అనంత రం ఎంపీ మాట్లాడుతూ 75 సంవత్సరాల ఈ వజ్రోత్సవ వేడుకలు ఈ పాఠశాల జరుపుకోవడం ఎంతో సంతోషకరమని,ఈ పాఠశాల పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇక్కడే ఇంటర్మీడియట్ పూర్తి చేసేందుకు ఇంటర్మీడియట్ కళాశాలను మంజూరు చేయిస్తానని తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లా డుతూ ఈ పాఠశాల అభివృద్ధి కొరకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటా యని అలాగే బీసీ హాస్టల్‌ను మంజూరు చేయుటకు నా వంతు కృషి చేస్తానని తెలి పారు.

ఈ కార్యక్రమంలో మార్కాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ ఇమిడి కాశీనాథ్, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికార ప్రతినిధులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : డా.గొట్టిపాటి లక్ష్మి




దొనకొండ, మేజర్‌న్యూస్: అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కోటను ప్రభుత్వం పాలన సాగిస్తుందని రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతుందని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద మండలంలోని పోలేపల్లి దొండపాడు దొనకొండ పంచాయతీలోని శివాజీ నగర్ ఓబ్బాపురంలో పలు అభివృద్ధి పనులకు ఆదివారం కడియాల లలిత్ సాగర్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ప్రజలు ఎంతో నమ్మకంతో కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రంలోని అన్ని పంచాయతీల్లో మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేస్తున్నారన్నారు రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శక్తి వంచన లేకుండా పనిచేస్తున్నారన్నారు. ఆయన స్ఫూర్తితో దర్శి నియోజకవర్గంలోని అన్ని పంచాయతీల్లో మౌలిక వసతులు కల్పన కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఏపీఓ దేవయ్య మండల పార్టీ అధ్యక్షులు నాగులపాటి శివ కోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, డేవిడ్, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈనెల 29, 30 తేదీల్లో మాగుంట పర్యటన



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు 29, 30వ తేదీల్లో పర్యటన వివరాలను కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. 29వ తేదీన ఉదయం 9 గంటలకు యర్రగొండపాలెం నియోజకవర్గం దోర్నాల మండలంలో వెలిగొండ ప్రాజెక్ట్ టన్నెల్ పరిశీలన కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడుతో కలిసి పాల్గొం టారు. 30వ తేదీన ఉదయం 8 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజ లకు అందుబాటులో ఉంటారు. 10 గంటలకు ఒంగోలులో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఇన్ చార్జి, మంత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, యన్.డి.ఏ కూటమి నాయకులతో నిర్వహించు సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలియజేశారు.

## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం కలిగిఉండాలి



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలం దేశాయి పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు చెకుముకి సంబ రాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. జిల్లా వ్యాప్తంగా 20ప్రభుత్వ పాఠశాలలు, 15ప్రైవేట్ పాఠశాలలు సంబరాలలో పాల్గొన్నాయి. పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు దేవరకొండ విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు నిత్య జీవితంలో సైన్స్ నేర్చుకుని వాస్తవిక దృక్పథాన్ని కలిగి ఉండాలన్నారు. జన విజ్ఞానం వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్ర రామారావు మాట్లాడుతూ, విద్యార్థులు సమాజంలోని అనేక మూఢనమ్మ కాలకు అవాస్తవిక దృష్టికి దూరంగా ఉండాలన్నారు. వేదిక బాపట్ల జిల్లా అధ్యక్షులు యాజలి భాస్కరరావు మాట్లాడుతూ, విద్యార్థులలో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుటకై గత 306సంవత్సరాలుగా చెకుముకి అనే పేరుతో సంబరాలు నిర్వహిస్తున్నా మన్నారు. జన విజ్ఞాన వేదిక బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి రంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ అక్షరాస్యత ఉద్యమంలోనూ మధ్య నిషేధ ఉద్యమంలోనూ జనవిజ్ఞాన వేదిక ప్రధాన పాత్ర పోషించిందని తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చినగంజాంకు చెందిన ఎం.సూర్య నారాయణ, బండారు నాగేశ్వరరావు విద్యార్థులకు మెమోం టోలు అందించుటకై ఆర్థిక సహకారాన్ని అందించాడు. భోజన వసతి కొరకు డాక్టర్ జి.సుబ్బారావు, దేశాయిపేట గ్రామ పెద్దలు సహకరించారు. జిల్లాస్థాయి చెకుముకి సంబ రాల నిర్వహణలో కర్ణ శ్రీనివాస్, హేమంత్ ఆర్థిక సహాయా న్ని అందించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా కార్యవర్గానికి చెందిన సాంస్కృతిక కన్వీనర్ యు.దక్షిణా మూర్తి ఆలపించిన జాగృతి గీతములు శ్రోతలను ఎంతగానో అలరించాయి. కార్యక్రమ నిర్వహణకై సహకరించిన వారిలో డి.హరిబాబు, పి.రంగారావు, బిక్షాలు బాబు, కే.శ్రీనివాసరావు, వీర ప్రసాదు, జి.సూరిబాబు, కుర్రా శ్రీనివాసరావు, హేమంత్ కుమార్, పాలేటి సురేష్, వెలుగొండా రెడ్డి, కుమార్, ఎల్.జయరాజు, నూతలపాటి కోటేశ్వరరావు, రమేష్ బాబు (సత్యం హైస్కూల్) కర్ణ శ్రీనివాస్‌లు ఉన్నారు.

## వివాహ వేడుకలో ఎంపి మాగుంట




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులోని బృందావనం కళ్యాణ మండపంలో రవీంద్ర రెడ్డి, నాగలక్ష్మి కుమార్తె రమ్యశ్రీ అచ్చుత్‌రెడ్డి వివాహ మహోత్సవంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

నూతన వధూవరులకు ఆశీస్సులు అందించారు. మాగుంట వెంట అయినాబత్తిన ఘనశ్యాం తదితరులు ఉన్నారు.

## దీపావళి క్రాకర్స్ అమ్మేవారికి అనుమతులు తప్పనిసరి: ఎస్ఐ



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండల టేషన్ పరిధిలోని కాకర్స్ విక్రయదారులు అనుమతులు తప్పని సరిగా తీసుకోవాలని ఎస్.ఐ. బి.శ్రీకాంత్ తెలిపారు. అనుమతులు తీసుకున్న తర్వాత అధికారులు సూచించిన ప్రదేశంలోనే తగు నిబంధనలు పాటించి విక్రయాలు జరపాలని, అలా కాకుండా పర్మిషన్ లేకుండా ఎవరైనా విక్రయాలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకో బడునని, బాణసంచి విక్రయ ప్రదేశాలలో చిన్నపిల్లలు లేకుండా చూసుకో వాలని, బాణా సంచి విక్రయ ప్రదేశంలో బీడీ, సిగిరెట్ కాల్చు వారిని రాకుండా జాగ్రత్తలు వహించాలని తెలియపరిచారు. అనుమతులు లేకుండా ఎవరైనా క్రాకర్స్ విక్రయాలకు పాల్పడితే కఠినమైన చర్యలు, కేసులు నమోదు చేయ బడునని ఈ సందర్భంగా ఎస్ఐ తెలిపారు.